జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం








రంగారెడ్డి | బుధవారం 4 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు



- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలి
- వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం
- ఏపీ సీఎం చంద్రబాబు
- పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ
- హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులు అనుసంధానం

**అమరావతి**

పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్టు వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. - మిగతా3లో

## జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం.. ఆరేళ్లలో తొలిసారి!

- భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటే
- కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం




## గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా భారత్



- కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- డిజిటల్ ప్రగతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వమే కారణం
- డిజిటల్ సమావేశం ఒక జాతీయ లక్ష్యమే కాదు.. అది ప్రపంచ అవసరం

## నడిరోడ్డుపై కొట్టే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు?

- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు.
- ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతున్నారు
- మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు
- రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు.



**తెనాలి**

రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ దిగజారి పోయిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన - మిగతా3లో



## ట్రంప్ ఫోన్ కాల్‌తో కాల్పుల విరమణ

- కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- ట్రంప్ ఆదేశాలను తూచా తప్పకుండా మోదీ పాటించారు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని నరేంద్ర మోదీ లొంగిపోయారు

# జగన్ ఖబడ్దార్

- చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదు'
- జగన్ రౌడీ షీటర్లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే
- తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా
- ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవు



## బీఎస్ఎఫ్ జవాను భూ సమస్యను 24 గంటల్లో పరిష్కరించాం



- ఏపీ మంత్రి నారా లోకేశ్!
- బీఎస్ఎఫ్ జవాను భూ సమస్యపై మంత్రి లోకేశ్ తక్షణ స్పందన
- 24 గంటల్లోనే శ్రీ సత్యసాయి జిల్లా జవానుకు ఊరట
- వైసీపీ నేత కబ్జా చేసిన రెండెకరాల భూమికి విముక్తి
- సెల్ఫీ వీడియో ద్వారా జవాను ఆవేదన, రంగంలోకి దిగిన అధికారులు

# ఎగరని కిసాన్ డ్రోన్

**అమరావతి**

అంతన్నారు.. ఇంతన్నారే అన్నట్టుగా ఉంది కూటమి ప్రభుత్వంలో కిసాన్ డ్రోన్ ప్రాజెక్టు పరిస్థితి. పగ్గాలు చేపట్టి ఏడాదైనా కూటమి డ్రోన్స్ ఎగరనంటున్నాయి. గతంలోనే డ్రోన్ పైలట్ల శిక్షణ ఇచ్చారు. రైతు కమిటీలను సిద్ధం చేశారు. కానీ, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంతో కిసాన్ డ్రోన్స్ అడుగు ముందుకుపడలేదు. తొలి ఏడాది విఫలమైనప్పటికీ రెండో ఏడాది రెట్టింపు టార్గెట్ పెట్టుకోవడం విస్మయానికి గురిచేస్తోంది. రైతు సేవా కేంద్రాల (పూర్వపు రైతు భరోసా కేంద్రాలు)కు అనుబంధంగా కస్టమ్ హైరింగ్ సెంటర్స్ (సీహెచ్‌సీ)కు కిసాన్ డ్రోన్స్‌ను పంపిణీ చేయాలని గత వైఎస్ జగన్ ప్రభుత్వం సంకల్పించింది. పంటల సాగు విస్తీర్ణాన్ని బట్టి 596 మండలాల్లో 1,755 ఆర్బీకేలను ఎంపిక చేసింది. యూనిట్ రూ.10 లక్షల అంచనాతో రూ.85 కోట్లు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు. డ్రోన్స్ నిర్వహణకు నలుగురు లేదా ఐదుగురు రైతులతో సీహెచ్‌సీలను సైతం ఏర్పాటు చేసి, వారిలో అర్హులైన 676 మందికి ఏన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఏపీ సెన్సార్ అండ్ స్మార్ట్ అప్లికేషన్స్ రీసెర్చ్ ఇన్ అగ్రికల్చర్ (అప్సరా) ద్వారా



పైలట్లుగా శిక్షణ ఇచ్చారు. డీజీసీఏ సర్టిఫైడ్ డ్రోన్స్ ఎంపిక, తయారీదారులతో ఎంప్యానల్ కోసం రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీని సైతం ఏర్పాటు చేశారు. సరిగ్గా.. కంపెనీ ఎంపిక సమయంలో పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం 80 శాతం సబ్సిడీపై గడిచిన రబీ సీజన్‌కు ముందుగానే కిసాన్ డ్రోన్స్ ఎగరవేస్తామంటూ గొప్పలు చెప్పింది. తొలి అసెంబ్లీ - మిగతా3లో

## అభిజీత్ ముహూర్తంలో రామ దర్బార్ పవిత్రీకరణ



## ఉక్రెయిన్ మరో సంచలనం... రష్యాలో ఆ కీలక బ్రిడ్జి కూల్చివేత

- క్రిమియా బ్రిడ్జ్‌పై మళ్ళీ భారీ పేలుడు
- క్రిమియా వంతెనపై నీటి అడుగున దాడికి పాల్పడ్డామన్న ఉక్రెయిన్
- 1100 కిలోల పేలుడు పదార్థాలు వాడినట్లు ఎస్‌బీయూ ప్రకటన
- వంతెన నీటి అడుగున ఉన్న పిల్లర్లే లక్ష్యంగా దాడి
- కొన్ని నెలలుగా ఈ ఆపరేషన్ కోసం ప్లాన్ చేసినట్లు వెల్లడి

## గుండెజబ్బుల ప్రమాదం పెంచుతున్న కరోనా..! చిన్నపాటి లక్షణాలు కూడా డేంజరే



# అభిజీత్ ముహూర్తంలో రామ దర్బార్ పవిత్రీకరణ

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిర నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇప్పుడు ఆలయంలో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది. 2024 జనవరి 22న గర్భ గుడిలో బాల రామయ్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇప్పుడు రెండవ ప్రాణ ప్రతిష్ఠ వేడుక ఈ రోజు నుంచి ప్రారంభమైంది, ఇది జూన్ 5న రామ్ దర్బార్ లోని విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠతో పూర్తవుతుంది. గంగా దసరా కూడా జూన్ 5న జరుపుకోనున్నారు. అయితే రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ ఆలయంలో జరుగుతుంది. ఈ సమయంలో భక్తులు రామ దర్బార్ ను దర్శనం చేసుకోలేరు.రామ దర్బార్ ను చూసేందుకు ప్రణాళిక వేసుకుంటున్న భక్తులు ఈ నెల 5న భక్తులు అయోధ్యకు రావద్దని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే వాతావరణం దృష్ట్యా రామ దర్బార్ ప్రతిష్ట సమయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం లేదని ఈ కార్యక్రమం కోసం ఎవరినీ ఆహ్వానించలేదని చెప్పారు. ఆయన సోషల్ మీడియా ద్వారా భక్తులను కోరారు.

అయితే.. భక్తులు యధావిధిగా బాల రామయ్యను దర్శనం చేసుకోవచ్చని ఆయన అన్నారు. అంతేకాని ప్రత్యేక ప్రణాళికతో మాత్రం భక్తులు అయోధ్యకు రావద్దని అభ్యర్థించారు. రామమందిరం మొదటి అంతస్తులో రామ దర్బార్‌తో పాటు.. ఆలయ ప్రాంగణంలో మిగిలిన 6 దేవాలయాలను కూడా ప్రతిష్టించనున్నారు. ఇవి గణేశుడు, శివుడు, భగవతి, హనుమంతుడు, సూర్యుడు, అన్నపూర్ణ దేవి సహా శ్రీ విష్ణువు అవతారంలోని మిగిలిన విగ్రహాలను ప్రతిష్టించనున్నారు. వీటికి సంబంధించిన ఆచారాలు ఈరోజు (జూన్ 3వ తేదీ మంగళవారం) నుంచి ప్రారంభమయ్యాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు.జూన్ 5న



ఉదయం 6:30 గంటలకు రామ దర్బార్ ప్రతిష్ట కార్యక్రమానికి కర్మ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠ ఉదయం 11:30 గంటలకు అభిజిత్ ముహూర్తంలో జరుగుతుంది. ఈ కార్యక్రమం జరిగే సమయంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారు. మధ్యాహ్నం 1 గంట వరకు రామ దర్బార్ కు సంబంధించిన కార్యక్రమాలు జరగనున్నవి. సోమవారం ఉదయం జూన్ 2వ సరయు ఒడ్డున మాతృ శక్తి ద్వారా భక్తితో గొప్ప కలశ యాత్ర జరిగింది. ఈసారి ప్రాణ ప్రతిష్ఠ ముహూర్తాన్ని అయోధ్య పండితులు నిర్ణయించారు. =

# గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా భారత్

**బ్రెజీలియా :** బ్రిక్స్ దేశాల మధ్య సైబర్ భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆకాంక్షించారు. స్టార్టప్ అభివృద్ధి, టెలీ కమ్యూనికేషన్స్, డేటా ప్రొటెక్షన్ చట్టం, డిజిటల్ స్కిల్స్ తదితర కార్యక్రమాలు భారత్‌ను గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా నిలబెడుతున్నాయన్నారు. డిజిటల్ ప్రగతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వమే కారణమని స్పష్టం చేశారు. బ్రెజిల్ రాజధాని బ్రెజీలియాలో నిర్వహించిన 11వ బ్రిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రుల సమావేశంలో భారత తరఫున ప్రతినిధిగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. భారతదేశ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(డీపీఐ)లో ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న డిజిటల్ మార్పు జరుగుతోందని కేంద్రమంత్రి వివరించారు. డిజిటల్ సమావేశం ఒక జాతీయ లక్ష్యమే కాదని, అది ప్రపంచ అవసరమని పెమ్మసాని స్పష్టం చేశారు. ఆ క్రమంలో ఆధార్, యూపీఐ సహా తదితర అంశాల్లో భారత్ ఏ విధంగా డిజిటల్ చైతన్యం సాధించిందనేది ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఆధార్ ద్వారా 95 కోట్ల మందికి పైగా ప్రజలకు భరోసా కలిగించే డిజిటల్ ఐడెంటిటీ లభించిందన్నారు. దీని వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ సేవలకు మరింత సౌలభ్యమైందని చెప్పారు. యూపీఐ ద్వారా జరిగే డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచ డిజిటల్ లావాదేవీల్లో 46 శాతం వాటా భారత్‌దేనని గుర్తు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఒక స్థిరమైన, అంచనా వేయదగిన డిజిటల్ వ్యవస్థను నిర్మించిందని వివరించారు. అలాగే బ్రిక్స్ దేశాల మధ్య డీపీఐ సహకారం పెంచుకోవాల్సి ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక సమావేశం, ప్రభావవంతమైన పాలనకు డీపీఐ ఒక కీలక




సాధనమని పేర్కొన్నారు. ఇక టెలికం మోసాలను ఎదుర్కొనే సంచార్ సాథీ కార్యక్రమం గురించి మంత్రి డాక్టర్ పెమ్మసాని సోదాహరణగా వివరించారు.

**ఈ సదస్సులోని ప్రధాన అంశాలు..**

కనెక్టివిటీ, స్థిరమైన స్పేస్ వినియోగం, పర్యావరణ బాధ్యత, డిజిటల్ ఎకో సిస్టమ్‌లన్నీ బ్రిక్స్ లక్ష్యాలతో సారూప్యంగా ఉన్నాయన్నారు. భారత్ 2.18 లక్షల గ్రామాలకు భారత్ నెట్ ద్వారా కనెక్టివిటీ కల్పించడం, 95 శాతం జనాభాకు దేశీయ 4జీ టెక్నాలజీని అందించడం, కేవలం రెండేళ్లలో 4.70 లక్షల 5జీ సైట్లు ఏర్పాటు చేయడం, లోకల్ 5జీ ఉత్పత్తిని ప్రోత్సహించడం, అలాగే ప్రపంచంలోనే తక్కువ డేటా రేట్లు అందిస్తున్న అంశాలను ఈ సందర్భంగా పెమ్మసాని వివరించారు. సరైన స్పెక్ట్రం నిర్వహణ, బాధ్యతాయుతమైన స్పేస్ ట్రాఫిక్ నియంత్రణ కోసం బ్రిక్స్ దేశాల సహకారం అవసరమని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు.

## గుండెజబ్బుల ప్రమాదం పెంచుతున్న కరోనా..!

# చిన్నపాటి లక్షణాలు కూడా డేంజరే

కరోనా మహమ్మారి 2019 సంవత్సరంలో చైనాలో వెలుగులోకి వచ్చింది. తక్కువ సమయంలోనే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. కొంతకాలంగా సైలెంట్ అయిన వైరస్.. ఇటీవల మళ్లీ విరుచుకుపడుతున్నది. మహమ్మారి వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పలు అధ్యయనాలు కరోనా వైరస్ శ్వాసకోశ వ్యాధులకు కారణమైనప్పటికీ.. శరీరంలోని అనేక భాగాలపై దుష్ప్రభావం కలిగిస్తుందని తెలిపాయి. కరోనావైరస్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు నిర్వహించారు. ఇటీవలి ఓ అధ్యయనంలో కొవిడ్‌తో గుండె సంబంధిత సమస్యలతో మరణాలు వేగంగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు, కార్డియాకరెస్ట్ కేసులు పెరిగాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వైరస్ వెలుగులోకి వచ్చాక గుండె సంబంధిత మరణాలు పెరిగినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మసాచుసెట్స్‌లో మరణించిన దాదాపు 1.28లక్షల మంది మరణ ధ్రువీకరణపత్రాల డేటాను పరిశోధకుల బృందం విశ్లేషించి హెచ్చరికలు జారీ చేశారు. మహమ్మారి నుంచి 2020 నుంచి 2023 మధ్య గుండె సంబంధిత మరణాల రేటు గణనీయంగా ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో ప్రొఫెసర్, రీసెర్చ్ డైరెక్టర్ జాసన్ హెచ్ వాస్ఫీ మాట్లాడుతూ కరోనా ఇన్ఫెక్షన్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని గత అధ్యయనాలు స్పష్టం చేశాయన్నారు. వైరస్ ప్రారంభం నుంచి గుండెపోటు, కార్డియాకరెస్ట్‌తో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గుర్తించామన్నారు. మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్‌తో




ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య 20-34శాతం తగ్గిందని ఆసుపత్రి డేటా చూపిస్తుందని, అయితే గుండెపోటు మరణాలు పెరిగాయని.. మహమ్మారి సమయంలో ఇతర ఆరోగ్య సేవల్లో లోపాన్ని హైలెట్ చేస్తుందని అధ్యయనాలు పేర్కొన్నాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఓ నివేదిక కోవిడ్-19 బాధిత వ్యక్తులు భవిష్యత్‌లో మూడేళ్ల తర్వాత ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా గుండెపోటు, స్ట్రోక్, అకాల మరణాలు సంభవించే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. లాస్ ఏంజిల్స్‌లోని సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ హూమన్ అల్లే మాట్లాడుతూ.. పాజిటివ్ పరీక్షించినప్పటికీ తీవ్రమైన లక్షణాలు కనిపించని వారికి కూడా హృదయ సంబంధ సమస్యల ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. కరోనావైరస్ కొంతమంది వ్యక్తులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తున్నట్లు కనిపిస్తోందని పరిశోధకులు పేర్కొన్నారు. కరోనా ఇన్ఫెక్షన్ మన శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే విషయంపై అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న శాస్త్రవేత్తల బృందం ఇటీవల అధ్యయనంలో ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించింది. గర్భదారణకు ముందు, గర్భదారణ సమయంలో కొవిడ్ ఇన్ఫెక్షన్ సంభవిస్తే.. గర్భం దాల్చిన 20వ వారానికి ముందు గర్భస్రావం అయ్యే ప్రమాదం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. గర్భధారణ సమయంలో కరోనా ఇన్ఫెక్షన్ గర్భస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ మైకేలా సాండోవల్ చెప్పారు. ఈ క్రమంలో మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు

**బెంగళూరు :** కన్నడ భాషపై తాను చేసిన కామెంట్స్‌పై వివాదం ముదురుతోన్న వేళ కమల్ హాసన్ తాజాగా స్పందించారు. కమల్ సారీ చెప్పాల్సిందేనంటూ వస్తోన్న డిమాండ్లు, హైకోర్టు కామెంట్స్ నేపథ్యంలో తాజాగా కర్ణాటక ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు లెటర్ రాశారు. తన వ్యాఖ్యలను అపార్థం చేసుకున్నారంటూ రాసుకొచ్చారు.రాజ్ కుమార్ కుటుంబంతో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడుతూ.. కన్నడ భాషపై తాను చేసిన కామెంట్స్‌ను అక్కడి వారు అపార్థం చేసుకోవడం బాధగా ఉందని కమల్ అన్నారు. తమిళం, కన్నడ ప్రజలు ఒకే ఫ్యామిలీ అని చెప్పడమే తన ఉద్దేశమని.. అంతే తప్ప ఏ భాషను తక్కువ చేయడం కాదంటూ లేఖలో పేర్కొన్నారు.ఒక భాష.. మరో భాషపై ఆధిపత్యం చెలాయించడాన్ని తాను వ్యతిరేకిస్తానని.. అన్నీ భాషలకు సమాన గౌరవం కోసం నిలుస్తానని కమల్ లెటర్‌లో పేర్కొన్నారు. 'తమిళంలాగే కన్నడ భాషకు సాంస్కృతిక నేపథ్యం ఉంది. దాన్ని నేను ఆరాధిస్తాను. కన్నడిగుల ఆదరణ నా కెరీర్ మొత్తం ఉంది. అందుకు నేను చాలా సంతోషిస్తున్నా. భాష పట్ల నా ప్రేమ నిజమైంది. కన్నడిగులు తమ మాతృభాషను ప్రేమించడాన్ని నేను గౌరవిస్తున్నా. తమిళం, కన్నడ, తెలుగు, మలయాళం ఇలా అన్నీ భాషలతోనూ నాకు ఎప్పటి నుంచే అనుబంధం ఉంది.నాకు సినిమా భాష తెలుసు. అది యూనివర్సల్ లాంగ్వేజ్. దానికి ప్రేమ, అనుబంధం మాత్రమే తెలుసు. అలా మన మధ్య ఉన్న బంధం గురించే మాట్లాడాను. ఈ ప్రేమ, బంధం గురించి నాకు నా సీనియర్లు చెప్పారు. ఆ ప్రేమ, అభిమానంతోనే శివరాజ్ కుమార్ (శివన్న) ఆడియో రిలీజ్ ఫంక్షన్‌కు హాజరయ్యారు. ఈ పరిణామాలతో ఆయన ఇబ్బందిపడడం విచారకరం. ఏది ఏమైనా మా మధ్య బంధం ఎప్పటికీ ఇలాగే ఉంటుంది. సినిమా.. ప్రజల మధ్య వారధిలాంటిది. అశాంతి, శత్రుత్వాన్ని నేను ఎప్పుడూ కోరుకోను.' అంటూ పేర్కొన్నారు.'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ వేడుకలో కమల్.. 'కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది' అంటూ కామెంట్స్ చేశారు. దీనిపై అధికార, విపక్ష సభ్యులతో పాటు కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్ సారీ చెప్పాలని.. లేకుంటే 'థగ్ లైఫ్' మూవీ రిలీజ్ అడ్డుకుంటామంటూ వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు.. కమల్ సైతం ఈ విషయంపై వెనక్కి తగ్గలేదు. 'థగ్ లైఫ్' మూవీని బ్యాన్ చేయాలంటూ కేఎఫ్‌సీసీ తాజాగా కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేయగా విచారించిన న్యాయస్థానం కమల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరేమైనా భాషావేత్తనా?, చరిత్రకారుడా?.. ఒక్క 'సారీ' చెబితే ఇంత దూరం రాదు కదా? అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా కమల్ కేఎఫ్‌సీసీకి లేఖ రాశారు. ఎక్కడా సారీ చెప్పకపోయినా.. తన కామెంట్స్‌పై వివరణ ఇచ్చారు.

## ట్రంప్ ఫోన్ కాల్‌తో కాల్పుల విరమణ

భోపాల్: పహల్గాం దాడి అనంతరం పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని నరేంద్ర మోదీ లొంగిపోయారని విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన పార్టీ కన్వెన్షన్‌లో పాల్గొని రాహుల్ ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే.. మోదీకి ట్రంప్ ఫోన్ చేశారు. మోదీజీ.. ఏం చేస్తున్నారని ఫోన్‌లో ట్రంప్ అడిగారు. నరేందర్ .. సరెండర్ అనగానే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు. ట్రంప్ ఆదేశాలను తూచా తప్పకుండా మోదీ పాటించారు " అని విమర్శించారు.

హనీమూన్‌కి వెళ్లిన జంట అదృశ్యం.. భర్త మృతదేహం గుర్తింపు

"అమెరికా బెదిరింపులను సైతం లెక్క చేయకుండా ఇందిరా గాంధీ హయాములో 1971లో పాకిస్థాన్‌ను భారత్ విచ్ఛిన్నం చేసింది. అగ్రరాజ్యాలకు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడింది. ఎప్పటికీ తలవంచదు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్.. వీరంతా అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులే"అని అన్నారు.

## నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

**న్యూ ఢిల్లీ :** ;ఆఫ్రికా దేశం ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మొక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా గురువారం ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి మూసా కాంబోకు విలేకరులకు తెలిపారు.నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మొక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వదరలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. అనేక మంది గాయపడ్డారు.

## జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం..
## ఆరేళ్లలో తొలిసారి!




**ఇంటర్నెట్ డెస్క్:** కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది. కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది.

ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు.

ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

# జగన్ ఖబడ్దార్.. మంత్రుల హెచ్చరిక

**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదంటూ ఫైర్ అయ్యారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిటిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. తల్లిని, చెల్లిని మోసం చేసింది జగన్ అని వ్యాఖ్యలు చేశారు. గతంలో ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారని.. గత 5 ఏళ్లలో దళితులపై దాడులు ఎలా చేశారో చూశామన్నారు. జగన్ రౌడీ షీటర్‌లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని అన్నారు. 'జగన్ ఖబడ్దార్.. మీకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదు' అని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవుపలికారు. వైఎస్ వివేకాను చంపితే వాళ్ళకు ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు. ఎన్నికల హామీలు ఎన్ని అమలు చేశారో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. రైతులను జగన్ ఎలా మోసం చేశారో తెలుసన్నారు. పింఛన్‌ను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు ఒకేసారి పెంచామని.. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఎక్కడ ఉందో చూపించు అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.

'జగన్ నీ భూ చట్టాలను రద్దు చేశాం. నీ హయంలో ఎన్ని లక్షల ఎకరాలు అక్రమాలు చేశారో.. ఇప్పుడు బయటికి వస్తున్నాయి' అని తెలిపారు. రాయలసీమను అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడు అని చెప్పుకొచ్చారు. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభం కానుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు ధ్వంసం చేశారని మండిపడ్డారు. అమ్మ ఒడి పథకం ద్వారా ఎంత మందికి ఇచ్చావు జగన్ అంటూ ప్రశ్నించారు. తాము తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ల్యాండ్, వైన్, మైన్‌లో అక్రమాలు చేశారంటూ మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



**జగన్ సిగ్గుపడాలి: మంత్రి అనగాని**

గంజాయి అమ్మే రౌడీ మూకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. తొమ్మిది కేసులు ఎదుర్కొంటున్న జాన్ విక్టర్ అమాయకుడైన అడ్వకేట్ అంటూ చెప్పడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీ మూకలతో దాడులు చేయించడమే రాజకీయంగా నడిపిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో జగన్ రౌడీ రాజకీయానికి చెంప చెళ్లుమనిపించినా.. క్రిమినల్ బుద్ధి అయితే ఇంకా మారలేదన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యం కుటుంబాన్ని కనీసం పరామర్శించని జగన్.. గంజాయి ముఠా వద్దకు మాత్రం పరిగెత్తుకొని వెళ్లారంటూ ఫైర్ అయ్యారు. జగన్‌కు తెలిసిందల్లా అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసం మాత్రమే అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

**జగన్ ఓ సైకో: ధూళిపాళ్ల**

అమరావతి: జగన్ మరోసారి సైకోలను మానసికంగా సిద్ధం చేస్తున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర (%మీూా ఐష్ట్రబశ్రీఅజూఖశ్రీశ్రీఖ చీుతీవఅ౦తీఖ%) ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల శాసనసభ్యుడు వైఎస్ జగన్ తెనాలి పర్యటనలో పోలీసు వాహనం మీద ఎక్కి వికృత చేష్టలకు పాల్పడిన సైకో అని వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పైశాచిక సైకోలకు మద్దతు పలకడానికి వెళ్లేందుకు సిగ్గుండాలని ఫైర్ అయ్యారు. ప్రజలు దిక్కరించినా జగన్ వైఖరిలో మార్పు లేదన్నారు. జగన్ లాంటి వ్యక్తులు ప్రజల్లో తిరిగే నైతిక హక్కు, ప్రజాస్వామ్యంలో ఉండే హక్కు లేదన్నారు. జగన్ 2.0 చూపిస్తానంటూ సైకోలను ఉసిగొల్పి అరాచకాలను మళ్ళీ మొదలెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పోలీసుల వాహనం మీద హోల్‌చల్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

# ఎగరని కిసాన్ డ్రోన్

-మొదటిపేజీ తరువాయి

సమావేశాల్లోనే ఈ మేరకు బడాయి పోయింది. డ్రోన్ సమ్మిట్‌లో సైతం కిసాన్ డ్రోన్స్‌పై ఊదరగొట్టారు.

**లక్ష్యానికి దూరంగా..**

ఆర్‌కేవీవై%-%ఎఫ్‌పీఆర్ 2024%-%25లో సబ్సిడీ కింద రూ.80 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించింది. డీజీసీఏ ధ్రువీకరించిన హెక్సా కాప్టర్ మోడల్ డ్రోన్స్ (కనీసం 30 కేజీల బరువుతో)ను ఎంపిక చేయాలని రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీ (ఎస్‌ఎల్‌టీసీ) సిఫార్సు చేసింది. కనీసం 20 ఎకరాల విస్తీర్ణంలో పంటకు ఒకేసారి పిచికారీ చేయగల బ్యాటరీ సామర్థ్యం ఉన్నవాటిని మాత్రమే ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. 17 కంపెనీలు 23 మోడల్స్‌ను ప్రదర్శించగా, క్షేత్రస్థాయి పరిశీలనలో 15 కంపెనీలకు చెందిన 19 మోడల్స్‌ను డీజీసీఏ ప్రమాణాల సాకుతో తిరస్కరించారు. కేవలం విహంగ టెక్నాలజీస్, డ్రోగో డ్రోన్స్ కంపెనీలను ఎంపిక చేయడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు గతంలో రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేసిన సీహెచ్‌సీలను పక్కనపెట్టి కూటమి రైతుల (సాగుకు దూరంగా ఉన్నవారితో) కమిటీలు ఏర్పాటు చేశారు. 80% సబ్సిడీ అని గొప్పలు చెప్పిన ప్రభుత్వం తొలుత 100% రైతు కమిటీలే భరించాలని, యూనిట్ గ్రౌండింగ్ తర్వాత సబ్సిడీని విడతల వారీగా జమ చేస్తామని ప్రకటించడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.

**ఏడాది పాటు ఇదిగో ఇచ్చేస్తున్నాం..**

అదిగో ఇచ్చేస్తున్నామంటూ కాలయాపన తప్ప ఒక్క డ్రోన్ కూడా పొలాల్లో ఎగురవేయలేని దుస్థితిలో ఉన్న కూటమి ప్రభుత్వం ఈ ఏడాది (2025%-%26)లో భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవడం గమనార్హం. నిరుడు 875 కిసాన్ డ్రోన్స్‌లో ఒక్కటీ ఇవ్వలేకున్నా.. ఈసారి దాదాపు రెట్టింపుగా 1,515 డ్రోన్స్ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. రైతు సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 80 శాతం సబ్సిడీపై వెయ్యి, వ్యవసాయ పట్టభద్రులకు 50 శాతం సబ్సిడీపై 75 కిసాన్ డ్రోన్లు ఇవ్వాలని సంకల్పించారు. ఇందుకోసం రూ.83.75 కోట్లు రాయితీగా ఖర్చు చేయనున్నట్టు చెబుతున్నారు.

**నమో డ్రోన్‌నూ ఖాతాలో**

వేసుకునే ఎత్తు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇప్పటికే డ్రోన్ ప్రాజెక్టు అమలులో విఫలమైంది. కొత్తగా భారీగా ఇస్తామని చెబుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నమో డ్రోన్ దీదీ' పథకంపై కన్నేసింది. దీని ద్వారా మహిళా సంఘాలకు 80 శాతం రాయితీపై ఇవ్వబోతున్న 440 డ్రోన్లను కూడా తన ఖాతాలో వేసుకునేందుకు ఎత్తు వేస్తోంది.

# 3,673 కోట్లతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణం

**విజయవాడ :** అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్-1 టెండర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్-1 టెండర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 48వ సీఆర్‌డీఏ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

జీఏడీ టవర్: రూ. 882 కోట్లతో నిర్మించే ఈ టవర్‌ను ఎన్.సి.సి. దక్కించుకుంది.

హెచ్.ఓ.డి. టవర్-1 ఒ 2: రూ. 1,487 కోట్లతో నిర్మించే ఈ టవర్ల బాధ్యతను షాపూర్జీ అండ్ పల్లంజీ సంస్థకు అప్పగించారు.

హెచ్.ఓ.డి. టవర్-3 ఒ 4: రూ. 1,304 కోట్లతో నిర్మించే ఈ టవర్ల నిర్మాణాన్ని ఎల్ అండ్ టి కంపెనీ చేపడుతుంది.

ఈ కంపెనీలు త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభిస్తాయని మంత్రి నారాయణ చెప్పారు. ప్రజల సౌలభ్యం కోసం, పరిపాలన అంతా ఒకే చోట జరిగేలా ఈ ఐదు టవర్లను నిర్మిస్తున్నారు. 2014?19 మధ్య రూపొందించిన డిజైన్ల ప్రకారమే ఈ టవర్ల పనులు కొనసాగుతాయి.

రెండో దశ ల్యాండ్ పూలింగ్: 40 వేల ఎకరాలకు సన్నాహాలు

అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దాదాపు 40,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.



భూమి అవసరం దేనికి?

హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం తరహాలో అమరావతిలో 5,000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం.

2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్.

మరో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా నగరం.

మొత్తంగా, ఈ ప్రాజెక్టులకు సుమారు 10,000 ఎకరాల భూమి అవసరమని మంత్రి తెలిపారు. భూసేకరణ లేదా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూమి సేకరించాలా అనే దానిపై గ్రామసభలు నిర్వహిస్తున్నారు. రైతులు ల్యాండ్ పూలింగ్‌కే మొగ్గు చూపుతున్నారని, ఇప్పటికే దాదాపు 36,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని మంత్రి వెల్లడించారు.ప్రస్తుతం అమల్లో ఉన్న ల్యాండ్ పూలింగ్ చట్టం ప్రకారం 217 చ.కి.మీ.కే అనుమతి ఉంది. ఈ పరిధిని మరింత పెంచేందుకు అథారిటీ సమావేశంలో ఆమోదం లభించింది విద్య, ఆరోగ్య సంస్థల రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.రానున్న మూడు సంవత్సరాల్లో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని, రెండో దశ ల్యాండ్ పూలింగ్‌ను కూడా పూర్తి చేసి అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

## త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలిపారు

## జగన్‌ను చూసి జాలిపడటం తప్ప ఇంకేం చేయలేం: రఘురామ ఎద్దేవా

**అమరావతి:** నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ.. దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్‌లాంటి వారిని చూసే వచ్చింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా? నాడు ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. ఆయన్ను చూసి జాలిపడటం తప్ప ఇంకేమీ చేయలేం" అని రఘురామ ఎద్దేవా చేశారు.

## నడిరోడ్డుపై కొట్టే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు?

-మొదటిపేజీ తరువాయి

అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గోవడ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవపడుతున్న కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళ్లు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు. ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు. విక్టర్ జేబులో కత్తి పోలీసులే పెట్టారు. ఈ వ్యవహారంలో తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఉన్నారు. ఇద్దరూ వీఆర్వో సమక్షంలో పంచనామా రాసుకున్నారు. అరెస్ట్ చేసిన వాళ్లను సకాలంలో కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు.

ఈ ఘటన జరిగిన తర్వాతే ముగ్గురి మీద రౌడీషీట్ తెరిచారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారనేది అర్థమవుతోంది. పోలీసులే తీర్పులు ఇస్తున్నారు. జరుగుతున్నది అన్యాయం అని తెలిసి కూడా.. ఎల్లో మీడియా బ్యాచ్ దారుణంగా కథనాలు ఇచ్చింది. గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చాయి. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యహారాన్ని కోర్టులు చూసుకుంటాయి. చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా?. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా? ఇది ధర్మమేనా?. పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా?. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు? పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారు? అని జగన్ ప్రశ్నించారు.

## బీఎస్ఎఫ్ జవాను భూ సమస్యను 24 గంటల్లో పరిష్కరించాం

శ్రీ సత్యసాయి జిల్లా, అమరాపురం మండలం, ఉదుకూరు గ్రామానికి చెందిన డి. నరసింహమూర్తి ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లో బీఎస్ఎఫ్ జవానుగా దేశ సేవలో ఉన్నారు. ఆయన సతీమణి తల్లిదండ్రులకు చెందిన రెండెకరాల భూమి అమరాపురం మండలం కె.శివరం గ్రామంలో ఉంది. అయితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేసిన నాగరాజు అనే వ్యక్తి, తన రాజకీయ పలుకుబడిని అడ్డుపెట్టుకుని ఈ భూమిని అక్రమంగా కబ్జా చేశారని నరసింహమూర్తి ఆరోపించారు. సరిహద్దుల్లో ఉంటూ తన కుటుంబానికి న్యాయం చేయలేకపోతున్నాననే ఆవేదనతో, ఆయన జమ్మూకశ్మీర్ నుంచే ఓ సెల్ఫీ వీడియో ద్వారా తన గోడును వెళ్లబోసుకున్నారు. తనకు న్యాయం చేయాలని, తన భూమిని తనకు ఇప్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

**మంత్రి లోకేశ్ చొరవ... చకచకా కదిలిన అధికారులు**

ఈ సెల్ఫీ వీడియో మంత్రి నారా లోకేశ్ దృష్టికి రావడంతో ఆయన తక్షణమే స్పందించారు. దేశం కోసం ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సైనికుడికి అన్యాయం జరగడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో స్వయంగా మాట్లాడి, భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, జవాను కుటుంబానికి న్యాయం చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఉరుకులు పరుగుల మీద రంగంలోకి దిగింది. అమరాపురం తహశీల్దార్, స్థానిక పోలీసు అధికారులు కె.శివరం గ్రామానికి చేరుకుని, వివాదాస్పద భూమిని క్షుణ్ణంగా సర్వే చేశారు. రికార్డులను పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించుకున్నారు. అనంతరం, పోలీసుల సమక్షంలో భూమికి హద్దులు ఏర్పాటు చేసి, జవాన్ నరసింహమూర్తి కుటుంబానికి ఆ భూమిని అప్పగించారు. దీంతో, గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ భూ వివాదానికి కేవలం 24 గంటల్లోనే శాశ్వత పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "దేశ రక్షణలో నిరంతరం శ్రమిస్తున్న మన సైనికుల సంక్షేమానికి, వారి కుటుంబాల రక్షణకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న జవాను తన భూమి కోసం ఆవేదన చెందాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం. నరసింహమూర్తి ఆవేదన నా దృష్టికి వచ్చిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి, 24 గంటల్లో సమస్యను పరిష్కరించాం. సైనికులకు ఎలాంటి సమస్య తలెత్తినా, మా ప్రభుత్వం తక్షణమే స్పందించి అండగా నిలుస్తుంది" అని పునరుద్ఘాటించారు.

## ఉక్రెయిన్ మరో సంచలనం... రష్యాలో ఆ కీలక బ్రిడ్జి కూల్చివేత

రష్యాకు అత్యంత కీలకమైన క్రిమియా వంతెనపై నీటి అడుగున జరిగిన పేలుడుకు తామే బాధ్యులమని ఉక్రెయిన్ భద్రతా సంస్థ (ఎస్‌బీయూ) సంచలన ప్రకటన చేసింది. ఈ దాడి కోసం 1,100 కిలోగ్రాముల పేలుడు పదార్థాలను ఉపయోగించినట్లు మంగళవారం వెల్లడించింది. ఈ ఘటనతో ఉక్రెయిన్, రష్యా మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి. క్రిమియా ద్వీపకల్పాన్ని రష్యాతో కలిపే కెర్చ్ జలసంధిపై నిర్మించిన 19 కిలోమీటర్ల పొడవైన రోడ్డు, రైలు వంతెనపై మంగళవారం తెల్లవారుజామున ఈ దాడి జరిగినట్లు ఎస్‌బీయూ తెలిపింది. వంతెన నీటి అడుగున ఉన్న పిల్లర్లను లక్ష్యంగా చేసుకుని ఈ పేలుడుకు పాల్పడినట్లు పేర్కొంది. "మేము గతంలో 2022, 2023 సంవత్సరాల్లో రెండుసార్లు క్రిమియా వంతెనపై దాడులు చేశాం. ఇప్పుడు నీటి అడుగున ఆ పరంపరను కొనసాగించాం," అని ఎస్‌బీయూ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఆపరేషన్ కోసం కొన్ని నెలలుగా ప్రణాళిక రచించినట్లు కూడా వివరించింది. ఎస్‌బీయూ విడుదల చేసిన ఫుటేజ్‌లో వంతెన సపోర్ట్ కాలమ్స్‌లో ఒకదాని సమీపంలో పేలుడు జరిగినట్లు కనిపిస్తోంది. రాయిటర్స్ వార్తా సంస్థ, వంతెన దృశ్యాలను శాటిలైట్ చిత్రాలు, ఫైల్ ఫోటోలతో పోల్చి చూసి ఆ ప్రదేశాన్ని నిర్ధారించింది. అయితే, ఈ వీడియో ఎప్పుడు రికార్డ్ అయిందనే విషయాన్ని మాత్రం స్వతంత్రంగా ధృవీకరించలేకపోయింది. మరోవైపు, వంతెన నిర్వహణ బాధ్యతలు చూస్తున్న రష్యా అధికారిక సంస్థ, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 4 గంటల నుంచి 7 గంటల వరకు వంతెనపై కార్యకలాపాలు నిలిపివేసినట్లు తెలిపింది.

## సంపాదకీయం

# మేఘాపై నిషేధమా?

పేరుకు తగ్గట్టుగానే మేఘా అమెరికా గడ్డమీద ఘర్జించింది. ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని, అందుకు సహాయపడుతున్న అమెరికా విద్యాలయాల పరిశోధనలను ప్రశ్నించింది. కేవలం మాటలతోనే కాదు, రూపంతో కూడా పాలస్తీనాకు సంఘీభావంగా నిలిచింది. పాలస్తీనా అంతటా కమ్ముకున్న కారుమబ్బులను చీలుస్తూ మేఘా ఎం. వేమూరి మాటలు తూటాల్లా తాకాల్సిన వారికి తాకాయి. ఇప్పుడు ఆ ధిక్కార స్వరం ప్రపంచమంతటా ప్రతి ధ్వనిస్తోంది. ఆమె స్వరాన్ని ఆందులోని నిజాన్ని కోట్లాది నెటిజన్లు వింటూ, తమ మిత్రులకు చేరవేస్తున్నారు. పాలస్తీనాలో కోల్పోతున్న పసిపిల్లల ప్రాణాలు చూసినప్పుడు మానవతవాదులు ఎంతగా ఘోషించారో, మేఘా గొంతు విన్నప్పుడు అంతగా పులకించారు. పాలస్తీనా కోసం తన వ్యక్తిగత భవిష్యత్తును ఫణంగా పెట్టిన నవ యవ్వన విజ్ఞాన వేత్త, వీరవనిత మేఘా ఎం. వేమూరి. ఆమె మూలాలు మన తెలుగు గడ్డపై వున్నందుకు గర్విద్దాం, ఆమె ధైర్యానికి జేజేలు పలుకుదాం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజా లో విశ్వవిద్యాలయాలు లేకుండా పోయాయి' అని అమెరికా, పాలస్తీనా విద్యావ్యవస్థల ద్వంద్వ స్వభావాన్ని ఒక్క వాఖ్యంలో మేఘా ప్రపంచానికి చాటారు. క్రమంగా కోల్పోతున్న ప్రపంచ ఆధిపత్యాన్ని తిరిగి పొందడానికి అమెరికా అధ్యక్షుడు బరితెగిస్తూ విపరీత చర్యలు ప్రకటిస్తుంటే, అదే గడ్డపై నిలిచి అమెరికా విద్యాలయాల పరిశోధనలు ఇజ్రాయిల్ హింసోన్మాదానికి ఎలా సహకరిస్తున్నాయో బద్ధలు కొట్టినట్లు మాట్లాడడం చిన్న విషయం కాదు. 56 ఇంచుల ఛాతి వుందని చెప్పుకునే అతిపెద్ద పాలకులే ట్రంపు నోటికి ఎదురు మాట్లాడలేక మౌనంగా తలదాచుకుంటుంటే మదించిన గజాన్ని అంకుశంలా నియంత్రించడానికి మేఘా ప్రయత్నించింది. ఇది యువతలో పెరుగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేకత కు ఒక ప్రతిరూపం. తాను మాట్లాడేది ఏమిటో, ఆ తర్వాత ఏమి జరుగుతుందో, తన భవిష్యత్ ఎలాంటి ప్రమాదంలో పడుతుందో స్పష్టంగా తెలిసి మాట్లాడడం వెనుక ఆమెలో, ఆమెలాంటి అనేక మంది యువతలో, విద్యాలయాల్లో మెదలుతున్న ఆలోచనలకు ప్రతిబింబం. ప్రపంచానికి ప్రాజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం అంటూ నీతులు చెప్పే అమెరికా వాటిని ఎలా కాలరాస్తోందో మేఘా, ఆమె కుటుంబంపైన విధించిన నిషేధ చర్యలు మరోసారి బట్టబయలు చేశాయి. అమెరికాలో ప్రతిష్టాత్మకమైన మస్సాచ్ సెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)లో మే 29న గ్రాడ్యుయేషన్ వేడుక సందర్భంగా జరిగింది. ఈ విద్యాలయంలో సీటు రావడం, డిగ్రీ పూర్తి చేయడం ప్రపంచంలో చాలా కొద్దిమందికి దొరికే అరుదైన అవకాశం. మన తెలుగు సంతతికి చెందిన మేఘా కంప్యూటర్ సైన్స్, న్యూరోసైన్స్, లింగ్విస్టిక్స్ కోర్సులో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె ఎంఐటిలో 2025 సంవత్సరానికి క్లాసు ప్రెసిడెంట్‌గా (మన యూనివర్సిటీల్లో ఛైర్మెన్ హోదా) వుంది. గ్రాడ్యుయేషన్ వేడుకల్లో క్లాసు ప్రెసిడెంట్‌గా మాట్లాడే అవకాశం ఆమెకు వచ్చింది. తన భావాలను వ్యక్తం చేయడానికి ఇది సరైన సందర్భంగా ఆమె భావించింది. ఇజ్రాయిల్ దురాక్రమణకు గురవుతున్న పాలస్తీనాకు మద్దతుగా సాంప్రదాయ ఎరుపురంగు కెఫియే కండువా ధరించి 'మనం డిగ్రీలు పూర్తి చేసి భవిష్యత్‌లోకి అడుగిడుతున్న ఈ సమయంలో, గాజాలో విద్యాలయాలే లేకుండా పోయాయని' అంది. 'పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి మన దేశమే (అమెరికా) కాదు, మన కళాశాల కూడా అలాంటి దాడిని ప్రోత్సహించడానికి సహాయపడుతుండడం సిగ్గుగా వుంది'. ఎంఐటిలో చేస్తున్న కీలక పరిశోధనలు ఇజ్రాయిల్ దళాలకు సహయపడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ 'ఎంఐటి పరిశోధన సంబంధాలను కలిగివున్న ఏకైక విదేశీ సైన్యం ఇజ్రాయిల్' అని చెప్పింది. యువత మేధో విజ్ఞానం పాలస్తీనా వినాశానికి సహాయపడడాన్ని ఆమె ప్రశ్నించింది. 'పాలస్తీనాను భూమి నుండి తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని' ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిర్భీతిగా ప్రకటించింది. 'ఉద్దేశపూర్వకంగా కార్యక్రమ సమయాన్ని, నియమాలను మేఘా ఉల్లఘించిందని' ఎంఐటి యాజమాన్యం ఆమెను, ఆమె తల్లిదండ్రులను క్యాంపస్ నుండి బహిష్కరించారు. ఆ వెంటనే మన దేశంలో లాగే అక్కడ కూడా మత, జాతి ఉన్మాద ముష్కరులు మేఘా, ఆమె కుటుంబం పైన సోషల్ మీడియాలో వికృత ట్రోలింగ్ చేశారు. మరోవైపు ప్రపంచంలోని అనేక దేశాల యువత, విద్యార్థులు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. మేఘా తెలివైన విద్యార్థిని. ప్రపంచ ప్రఖ్యాత ఎంఐటి విద్యార్థి నాయకురాలు. ఆమె తాత్కాలిక ఆవేశంతో మాట్లాడిన మాటలు కావు అవి. గత కొన్ని సంవత్సరాలుగా పాలస్తీనాలో జరుగుతున్న జాతి దురహంకారం గురించి తాను వింటున్న, చూస్తున్న ఘటనలకు మేధోవంతురాలి స్పందన అది. జార్జియాలోని అల్ఫారెట్టాలో పుట్టిపెరిగిన మేఘా ప్రాథమిక విద్య అక్కడే పూర్తి చేసింది. విద్యార్థి దశలోనే జోర్డాన్‌లోని హైస్కూల్ విద్యార్థుల కోసం న్యూరోసైన్స్ పాఠ్యాంశాల కరికులమ్ రూపొందించింది. 2021లో అమెరికాలో నేషనల్ మెరిట్ అవార్డు సాధించి ఎంఐటిలో స్థానం దక్కించుకుంది. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి క్లాసు ప్రెసిడెంట్‌గా ఎన్నికై చదువుతోపాటు సామాజికస్పృహలో ముందుంది. ప్రపంచాన్ని ముఖ్యంగా పాలస్తీనాలో జరుగుతున్న పరిణామాలను విజ్ఞతతో నిశితంగా పరిశీలించింది. భావాలను ధృఢపరుచుకుంది. సందర్భం వచ్చినప్పుడు స్పష్టంగా ప్రకటించింది. విద్యాలయాల్లో భిన్న దృక్పథాలు, ప్రశ్నించేతత్వం లేకుండా విజ్ఞానం వికసించదు. కళ్లెదురుగా జరుగుతున్న దుర్మార్గాలను, అన్యాయాలను, వాటి మూలాలను పరిశోధించడం, తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటించడం విద్యకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణాలని మేఘా గుర్తించింది, ఆచరించింది. ఆ మాత్రపు ప్రశ్నను కూడా ప్రపంచంలోని అనేక దేశాధినేతలు, వారి అనుయాయులు సహించలేకపోవడం నేటి వ్యవస్థలో వున్న అతిపెద్ద బలహీనత. కొద్ది నెలల క్రితం అమెరికాలోని ప్రిన్‌టన్ యూనివర్సిటీలో పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శనలో పాల్గొన్న 110 మంది విద్యార్థులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తమిళనాడుకు చెందిన అచింతన్ శివలింగన్ అనే అమ్మారు హసన్ సయ్యద్ అనే అబ్బాయి కూడా ఉన్నారు. సామ్రాజ్యవాదం ఇంతగా నిర్బంధాలకు పాల్పడుతుందంటే దానికి ప్రతిఘటన పెరుగుతుందని స్పష్టమవుతుంది. మేఘాకు అండగా మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్ర ప్రభుత్వంలో తమకున్న పలుకుబడిని ఉపయోగించి ఆమెపై విధించిన నిషేధాన్ని తొలగించేందుకు తోడ్పడాలి. మహిళల హక్కుల గురించి మాట్లాడే పవన్ కల్యాణ్ ఈ ఘటనపై తక్షణం మాట్లాడుతారని ఆశిద్దాం. రాష్ట్రంలోని విద్యార్థులు, అభ్యుదయ, ప్రజాతంత్రవాదులు స్పందించి మేఘా ఎం వేమూరికి అండగా నిలుద్దాం.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బాల్యానికి స్వేచ్ఛ



ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలవద్ద బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్ళు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమ దోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హొటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పను లకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించరాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవాలని నిర్ణయించారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయి కూడా. బాలల హక్కుల సంబంధిత కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

# సంక్షోభాల్లో పిల్లలు బలవుతున్నారా!



యుద్ధాలు, సంక్షోభాల విష వలయంలో ప్రపంచ మానవాళి చిక్కుకొని సతమతం అవుతున్నది. యుద్ధాలతో అందమైన సహజ ప్రకృతి క్షణాల్లో శ్మశాన వాటికలుగా మారుతున్నాయి. యుద్ధాలు, సంక్షోభాలతో ప్రపంచ మానవాళి గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం, ఆస్తి నష్టాలు, ఆర్థికంగా చితికి పోవడం, పర్యావరణ కాలుష్య కోరల్లో చిక్కుకొని పోవడం, అమాయక పిల్లలు సహితం ప్రాణాలు కోల్పోవడం లేదా గాయపడడం, పాఠశాలలు మూత పడడం, ఆరోగ్య సంరక్షణకు విఘాతం కలగం జరుగుతోంది. 2023లో ప్రపంచ నలుమూలల జరిగిన లాండ్‌మైన్స్, విస్ఫొట ఆయుధాలు పేలడంతో 11,649 మంది పిల్లలు మాత్రమే చనిపోవడం లేదా అంగవైకల్యాన్ని పొందడం జరిగింది. కాంగో, సొమాలియా, నైజీరియా లాంటి దేశాల్లో 8,655 మంది పిల్లలు సంక్షోభ వ్యవస్థలో వినియోగించబడడం, 4,356 మంది పిల్లలు బలవంతంగా అపహరించబడడం జరిగింది. అఫ్ఘనిస్థాన్, మియన్మార్, సూడాన్ లాంటి దేశాల సంక్షోభాల్లో 1,470 మంది పిల్లలు లౌంగిక వేధింపులకు గురి కావడం, 5,205 మంది మానవీయ సేవలకు దూరం కావడం జరిగింది. 2021 – 23 మధ్య వివిధ సంక్షోభాల్లో 1,650 పాఠశాలలు/ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడం జరిగి పిల్లలు చదువులకు దూరం కావడంతో పాటు అనారోగ్యాలను మోయడం జరిగింది. 1982లో లెబనాన్ – పాలస్తీనా యుద్ధంలో అమఆయక పిల్లలు ఆహుతి కావడాన్ని తీవ్రంగా భావించిన ఐరాస ప్రతి ఏట 04 జూన్‌న "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" లేదా "ఇంటర్నేషనల్ జే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్" పాటించాలని సభ్య దేశాలకు సూచించడం జరిగింది. యుద్ధాలు, సంక్షోభాలు జరిగినపుడు అమాయక పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ దురలవాట్ల గుప్పిట్లో చిక్కుతున్నారు. తాజా వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల పిల్లలు సంక్యోభ ప్రదేశాల్లో దుర్భర జీవితం గడపడం లేదా ప్రాణాలు కోల్పోయే అంచున నిలబడడం జరుగుతున్నది. దాదాపు 50 మిలియన్ల పిల్లలు ఇండ్లను కోల్పోయి శిబిరాల్లో గడుపుతుండడం, 200 మిలియన్ల పిల్లలు లౌంగిక హింకకు లోనవుతున్నారు. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, అర్జెంటీనా, రష్యా, నైజీరియా, ఇండోనేషియా లాంటి దేశాల్లో పిల్లల భవిష్యత్తు అగమ్యగోచర దుస్థితికి చేరింది. దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం–2025 ఇతివృత్తంగా "శారీరక, మానసిక, భావోద్వేగ వేధింపుల బాదిత పిల్లల బాధను అర్థం చేసుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నేడు ఉక్రెయిన్ – రష్యా, ఇజ్రాయిల్ – పాలస్తీనా మధ్య భీకర పోరు జరుగుతోంది. 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఏళ్ల తరబడి కొనసాగుతూ నేటికీ భీకరం స్థాయిలో కొనసాగుతున్నది. ఈ యుద్ధంలో రష్యాలో 2,23,000 మంది గాయపడడంతో పాటు అందులో 43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ పక్షాన 1,31,000 గాయపడడంతో పాటు అందులో 17,500 మంది మరణించడం జరిగింది. ఈ యుద్ధంలో 2,520 మంది పిల్లలు గాయపడడంతో పాటు అందులో 669 మంది అమాయక పిల్లలు మరణించారు. దీనికి తోడుగా ఉక్రెయిన్‌లో 1,600 పాఠశాలలు, 786 వైద్య కేంద్రాలు ధ్వంసం అయ్యాయి. దాదాపు 44 శాతం మంది పిల్లలు చదువులకు దూరంగా, ఆకలి చావుల మధ్య తాత్కాలిక శరణార్థి శిబిరాల్లో కాలం గడుపుతున్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపు 50,000 మంది పిల్లలు గాయపడడం లేదా మరణించడం జరిగింది. నేడు ఉక్రెయిన్, పాలస్తీనాల్లో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు చావు నోట్‌లో తలపెట్టి కాలం గడపడం చూస్తున్నాం. యుద్ధాల్లో మానవీయత మంట గలుస్తోంది. యుద్ధ ప్రదేశాలు, సంక్షోభ ప్రాంతాల్లో మానవ హక్కులు మంటగలవడంతో పాటు పిల్లల నిండు నూరేళ్ల జీవితాలు చిన్నతనంలోనే చితికి పోతున్నాయి. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడంతో పిల్లల చదువులకు విఘాతం కలగడం, ఆరోగ్య కేంద్రాలు కొరవడడంతో రోగాల పాలు కావడం జరుగుతోంది. ఈ ప్రదేశాల పిల్లలను కాపాడడం, విద్య అవకాశాలు కొనసాగించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం, అంగవైకల్యం పొందడాన్ని నిరోధించడం, లౌంగిక హింసకు దూరంగా తగు చర్యలు తీసుకోవడం, అపహరించడాన్ని నిరోధించడం లాంటి చర్యలను తీసుకోవాలి, లేత పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలి.

# డా.కంభంపాటి సాంబశివమూర్తికి " సంస్కృత మహామహోపాధ్యాయ " పురస్కాం




**జూన్ 3, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** డా.కంభంపాటి సాంబశివమూర్తికి " సంస్కృత మహామహోపాధ్యాయ " పురస్కారప్రదానం 1910 వ సంవత్సరంలో ప్రయాగరాజ్ లో (అలహాబాద్) పండిత్ మదనమోహన్ మాలవీయ సత్సంకల్పంతో అధ్యక్షునిగా హిందీ సంస్కృత భాషల ప్రచారం, ఉత్తర, దక్షిణ భారత ప్రాంతాలమధ్య జాతీయసమైక్యత కోసం స్థాపింపబడిన హిందీ సాహిత్య సమ్మేళన, ప్రయాగ, ప్రయాగరాజ్ వారు సంస్కృతభాషాసాహిత్యాల ప్రచారప్రసారాలకు గత 40 సంవత్సరాలుగా చేసిన ఉల్లేఖనీయమైన సేవలను గుర్తించి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి లోని ఆచార్య డా. కంభంపాటి సాంబశివమూర్తి "సంస్కృత మహామహోపాధ్యాయ" సర్వోచ్ఛ మానద ఉపాధిని 27-05-2025 నాడు అలహాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి డా. సుధీర్ నారాయణన్ చే ప్రదానం చేయడమైనది. డా. కంభంపాటి సాంబశివమూర్తి కృష్ణాజిల్లా-ఆగిరిపల్లిలో శ్రీ కంభంపాటి లక్ష్మీనారాయణా వధాన్లు, వెంకటలక్ష్మీదంపతులకు జన్మించిరి.వీరివద్దనే శ్రీసాంబశివమూర్తి కృష్ణయజుర్వేదాన్ని అధ్యయనం చేసి, పరీక్షనిచ్చిరి. శ్రీసాంబశివమూర్తి తమ ఏడవయేటన తమ పినతండ్రిగారు పశ్చిమగోదావరిజిల్లా రేలంగి గ్రామవాస్తవ్యులు బ్రహ్మశ్రీ వేంకటసుబ్రహ్మణ్యం, శ్రీమతి వేంటసూర్యకాంతం దంపతులచే దత్తపుత్రులుగా స్వీకరింపబడిరి. వీరు బాల్యజ కాలంలోనే తమదత్తతండ్రిగారివద్ద క్షుణ్ణంగా స్మార్తప్రక్రియలను ప్రయోగాత్మకముగా అభ్యసించిరి. శ్రీసాంబశివమూర్తి పశ్చిమగోదావరిజిల్లా రేలంగిగ్రామంలో పదవతరగతివరకు అభ్యసించిన పిమ్మట తూర్పుగోదావరిజిల్లా పొడగట్లపల్లి గ్రామంలో సాహిత్యవిద్యాప్రవీణను పూర్తిచేసుకొని, తిరుపతి-కేంద్రీయ సంస్కృత విద్యాపీఠంలో శిక్షాశాస్త్రి సంస్కృత సాహిత్యంలోనూ, మరియు సంస్కృత శిక్షాశాస్త్రంలోనూ విద్యావారిధి ఉపాధులను పొందిరి. మరియు విశాఖపట్నం లోని ఆంధ్రావిశ్వవిద్యాలయం నుండి ఎమ్.ఎ. (సంస్కృతం), ఎమ్.ఎ.(తెలుగు) ఉపాధులను సాధించిరి. కేంద్రీయ హిందీ నిదేశాలయం, న్యూఢిల్లీ నుండి "డిప్లమో ఇన్ హిందీ" ని పొందిరి. శ్రీమూర్తి ముందుగా ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో టిజిటి, పిజిటి సంస్కృతంగా తమ అధ్యాపకవృత్తిని ప్రారంభించి న తర్వాత రాష్ట్రీయ సంస్కృత సంస్థానం, న్యూఢిల్లీ వారి అధీనం లోని కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం, పూరీ, ఒరిస్సా రాష్ట్రంలో వ్యాఖ్యాతగానూ, అటుపిమ్మట జగద్గురురామానందాచార్య రాజస్థాన సంస్కృత విశ్వవిద్యాలయంలో శిక్షావిభాగంలో సహాచార్యునిగా కార్యాన్ని నిర్వహించిరి. ప్రస్తుతం వీరు రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం- తిరుపతిలో పరీక్షానియంత్రకులుగా బాధ్యతలను నిర్వహించుచున్నారు. వీరు విశ్వవిద్యాలయాలలో కులసచివ, విత్తాధికారి, నిదేశక, సంకాయప్రముఖ, విభాగాధ్యక్షులుగా అనేకమైన ప్రశాసనిక బాధ్యతలను నిర్వహించిరి. శ్రీమూర్తి శోధమార్గదర్శకత్వంలో 22 శోధవిద్యార్థులు పిహెచ్.డి. ఉపాధిని, 06 విద్యార్థులు ఎమ్.ఫీల్. డిగ్రీలను పొందిరి. డా.మూర్తిగారు సంస్కృత-ఆంధ్ర-ఆంగ్లభాషలలో 20 పైగా గ్రంథాలను రచించి, సంస్కృత ఛాత్రబృందానికి ఎనలేని సేవ చేసిరి.వివిధపత్రికలలో వీరు లిఖించిన లేఖలు, శోధపత్రాలు ప్రచురింపబడినవి. అటులనే వీరు శతాధిక అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ సంగోష్ఠులయందు, కార్యశాలలయందు,సమావేశాదులయందు పాల్గొని తమ శోధపత్రాలను సమర్పించి పండితుల మన్ననలను పొందిరి. శ్రీమూర్తిగారు థాయిల్యాండ్ మహారాణియయిన మహాచక్రి సిరింధరాచేత పురస్కారంతో సత్కరింపబడిరి . శ్రీసాంబశివమూర్తియొక్క సంస్కృత భాషాసాహిత్య సేవాతత్పరతకు వైదికశిరోమణి, శిక్షావిశారద, సంస్కృత శిక్షాభారతి, సంస్కృత శిక్షకరత్నం మొదలగు బిరుదములతో సన్మానించారు. ఈ సందర్భంగా సంస్కృత విశ్వవిద్యాలయ కులపతులు ఆచార్య గుళ్ళపల్లి శ్రీరామకృష్ణమూర్తి, అధ్యాపకులు, అధికారులకు మరియు విశ్వవిద్యాలయ సిబ్బంది సాంబశివమూర్తిని అభినందించిరి.

# కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలో ఫీజులు దోపిడీ ను అరికట్టాలి

- ఎస్ఎఫ్ఐ ఫీజు రెగ్యులేషన్ కమిటీ ను పకడ్బందీగా నిర్వహించాలి.






**జూన్ 3, తిరుపతి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి)** తిరుపతి జిల్లా లోని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలో అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజుల దోపిడీ ను అరికట్టాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారికి మరియు జిల్లా విద్యా శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, కార్యదర్శి భగత్ రవి లు మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే జిల్లా లోని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు వ్యాపార కేంద్రాలు గా మారి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కాకుండ ఒక్కో స్కూల్ ఒక్కో రకంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యా కేంద్రం లో వ్యాపార కేంద్రంగా మార్చి బుక్స్ నుంచి అన్ని స్టేషనరీ లు బయటి ధర కంటే రెండు ఇంతలు ధర లతో ప్రత్యేకంగా ఆ స్టేషనరీ లకు పాఠశాల లోని క్లాస్ రూంలో కేటాయించి తల్లితండ్రులు లను అన్నారు. తల్లితండ్రుల తో కమిటీ ఏర్పాటు చేసి ఎఫ్ఆర్సి చైర్మన్ గా కలెక్టర్ గారు కలిసి జిల్లా లోని ఫీజులు నిర్ణయం చేసి పగడ్బందీగా అమలు చేయాలనీ, ఉల్లాగించిన విద్యా సంస్థల పై కఠినంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కలెక్టర్ గారు స్పందిస్తూ..... త్వరలి ద్వారా సమావేశం నిర్వహించి అక్రమ ఫీజులును నియంత్రస్తాం అన్ని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి తేజ, నాయకులు శివ, శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## పత్తికొండ ఆర్.టి.సి. బస్టేషన్‌ను తనిఖీ చేసిన ఆర్డీవో భరత్ నాయక్




**ప్రజా జ్యోతి పత్తికొండ** రెవెన్యూ విభాగపు అధికారి డాక్టర్ భరత్ నాయక్ మంగళవారం పత్తికొండ ఆర్.టి.సి. బస్ స్టేషన్ ను తనిఖీ చేయడము జరిగినది. బస్సు స్టేషన్ యొక్క పరిశుభ్రత సీటింగ్/ వెయిటింగ్ సౌకర్యం, తాగు నీరు సౌకర్యం, టాయిలెట్ సౌకర్యము, బస్సు స్టేషన్లో బస్సు షెడ్యూల్లు మరియు రూట్ల గురించిన సమాచారం అందుబాటులోఉంచవలెనని ఆర్డీవో భరత్ నాయక్ డిపో మేనేజర్ గారికి బస్సు స్టేషన్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. తహసీల్దార్ సాయిరాజు, తెలిపారు.

## జగనే పెద్ద వెన్నుపోటుదారుడు

**విశాఖపట్నం :** వైసీపీకి వెన్నుపోటు దినం నిర్వహించే నైతిక హక్కు లేదని.. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డినే పెద్ద వెన్నుపోటు దారుడని ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్,విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా మని అన్నారు.శివ కుమార్కి వెన్ను పోటు పొడిచి ఆ పార్టీని జగన్ తీసుకున్నారని మండిపడ్డారు గండి బాబ్జి.వైసీపీ అధినేత జగన్.. తన బాబాయ్ హత్యకి గొడ్డలి పోటు పొడిచారని.. ఇప్పుడు వెన్నుపోటు దినం నిర్వహించడం విడ్డూరంగా ఉందని ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, విశాఖపట్నం జిల్లా టీడీపీ అధ్య క్షులు గండి బాబ్జి విమర్శించారు.

# డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణకై తిరుపతి ఎంపి డిమాండ్

సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రికి లేఖ




**జూన్ 3, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి నగరంలోని ఎమ్మార్‌పల్లిలో ఏఆర్ కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడితే, నా దగ్గర విధులలో లేని వ్యక్తికి సంబంధించిన వ్యవహారాన్ని నాకు అంటగట్టాలని చూడడం టీడీపీ దగాకోరుతనానికి నిదర్శనమని ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకప్పుడు తన దగ్గర గన్‌మ్యాన్‌గా పని చేసిన ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను, ఈ ఏడాది ఫిబ్రవరి 26న ప్రభుత్వానికి తిరిగి పంపానని గుర్తు చేశారు. డాక్టర్ గురుమూర్తి పేర్కొన్నారు. ఇవన్నీ తాను చెప్పడం కాదని, సంబంధిత రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా కి లేఖ రాశారు. ప్రజలిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తించడం మినహా, తనకు ఇతర అంశాల గురించి తెలియదని తిరుపతి ఎంపీ స్పష్టం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, తిరుమలలో శాంతిభద్రతలు కొరవడ్డాయని, తగిన చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా గారికి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకూ పోరాడుతానని ఆయన హెచ్చరించారు. అలాగే తనపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు జాతీయ స్థాయిలోని అన్ని రకాల విచారణ సంస్థలతో దర్యాప్తు చేయించాలని కోరుతూ లేఖలు రాస్తున్నట్టు ఆయన వెల్లడించారు. ఇలాంటి సంస్కారహీనమైన, తప్పుడు విధానాలతో తన మనోస్థైర్యాన్ని, పోరాట పటిమను దెబ్బతీయలేరని గుర్తించుకోవాలని ఆయన హితవు పలికారు. సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రికి లేఖ జూన్ 3, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) తిరుపతి నగరంలోని ఎమ్మార్‌పల్లిలో ఏఆర్ కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడితే, నా దగ్గర విధులలో లేని వ్యక్తికి సంబంధించిన వ్యవహారాన్ని నాకు అంటగట్టాలని చూడడం టీడీపీ దగాకోరుతనానికి నిదర్శనమని ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకప్పుడు తన దగ్గర గన్‌మ్యాన్‌గా పని చేసిన ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను, ఈ ఏడాది ఫిబ్రవరి 26న ప్రభుత్వానికి తిరిగి పంపానని గుర్తు చేశారు. డాక్టర్ గురుమూర్తి పేర్కొన్నారు. ఇవన్నీ తాను చెప్పడం కాదని, సంబంధిత రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా కి లేఖ రాశారు. ప్రజలిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తించడం మినహా, తనకు ఇతర అంశాల గురించి తెలియదని తిరుపతి ఎంపీ స్పష్టం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, తిరుమలలో శాంతిభద్రతలు కొరవడ్డాయని, తగిన చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా గారికి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకూ పోరాడుతానని ఆయన హెచ్చరించారు. అలాగే తనపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు జాతీయ స్థాయిలోని అన్ని రకాల విచారణ సంస్థలతో దర్యాప్తు చేయించాలని కోరుతూ లేఖలు రాస్తున్నట్టు ఆయన వెల్లడించారు. ఇలాంటి సంస్కారహీనమైన, తప్పుడు విధానాలతో తన మనోస్థైర్యాన్ని, పోరాట పటిమను దెబ్బతీయలేరని గుర్తించుకోవాలని ఆయన హితవు పలికారు.

## తుడా చైర్మన్ ని కలిసిన పలువురు సర్పంచులు...

**జూన్ 3, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తుడా చైర్మన్ గా నియమితులైన డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని చిగురువాడ సర్పంచ్ ప్రదీప్ కుమార్ రెడ్డి, కమ్మ కండ్రిగ సర్పంచ్ వేణు, కేసిపేట సర్పంచ్ పిపాసి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. చురగొన్న దివాకర్ రెడ్డి తుడా చైర్మన్ అవడం సంతోషంగా ఉందన్నారు. దేవదేవుని ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిగురువాడ గ్రామస్తులు హేమ సుందర్, సోమశేఖర్ రెడ్డి, ధనంజయ రెడ్డి, కేశవులు, చంగల్ రాయలు, సుబ్రహ్మణ్యం, చిన్న, జీవన్ యాదవ్, మించల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతిపురం పంచాయతీలో వైభవంగా గంగమ్మ జాతర.





గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి నాని .

**జూన్ 3, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం పద్మావతిపురం పంచాయతీలో వైభవంగా గంగమ్మ జాతరను పంచాయతీ ప్రజలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా పద్మావతిపురం పంచాయతీకి విచ్చేసిన పులివర్తి నాని గారికి ఘనంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. పులివర్తి నాని గారికి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పద్మావతిపురం పంచాయతీలోని గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి... ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన పులివర్తి నాని గారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని కలిసిన క్రడాయ్ ప్రతినిధిలు...




**జూన్ 3, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని మంగళవారం తుడా కార్యాలయంలో క్రడాయ్ ప్రతినిధిలు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందజేసి దుస్సాలవులతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. తమ క్రడాయ్ సభ్యులైన డాలర్స్ దివాకర్ రెడ్డి గారు తుడా చైర్మన్ గా నియమితులవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి నగరం నెక్స్ట్ లెవెల్ కి వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి నగర అభివృద్ధిలో తుడా తో కలిసి క్రడాయ్ కూడా పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రడాయ్ తిరుపతి చాప్టర్ చైర్మన్ గోపీనాథ్, అధ్యక్షులు రాంప్రసాదరావు, ఉపాధ్యక్షులు రాజేష్, కార్యదర్శి నరసింహారెడ్డి, ట్రెజరర్ హరికృష్ణ,సభ్యులు స్వరూప్, ప్రభాకర్, నీలేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిని కలిసిన వైసీపీ శ్రేణులు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అనుబంధ విభాగాల కమిటీల్లో పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా ఏలేశ్వరం నగర పంచాయితీ వైసీపీ నాయకుడు బదిరెడ్డి గోవింద్ ని నియమించారు.తనకి ఈ అవకాశం కల్పించిన పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభంని,వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని కిర్లంపూడిలో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాల వేసి ఘన సన్మానం చేశారు.అలాగే ఇటీవల ఏలేశ్వరం నగర పంచాయితీ నుండి పార్టీ కమిటీల్లో నియమించిన వారిని బదిరెడ్డి గోవింద్ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకి పరిచయం చేసారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని గిరిబాబు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అమీర్,మండలం పార్టీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు దేగల చంద్రమౌళి, పేకల జాన్,జెవిఆర్ ట్రస్ట్ చైర్మన్ జువ్విన వీర్రాజు,ఏలేశ్వరం పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు లోగీసు శేఖర్,ఏలేశ్వరం ఆర్టిఐ వింగ్ అధ్యక్షుడు దత్తి రాజా,ఏలేశ్వరం పట్టణ మైనారిటీ వింగ్ అధ్యక్షుడు డి నూరిన్ ఖాన్,యూత్ వింగ్ అధ్యక్షుడు ఈపి రాము,పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు దనేడి సురేష్, ప్రధాన కార్యదర్శులు సిరిపురపు రాజేష్ రాజేష్,గొడుగు నాగేంద్ర, కార్యదర్శులు వాడపల్లి శ్రీను,దత్తి రామకృష్ణ,భీశెట్టి రాజా,రెడ్డి రాజా సభ్యులు పప్పల సింహాద్రి,పతివాడ జగదీశ్వరరావు,బంగారు రాజు, రౌతు శ్రీను,చందక్ శేషు,రేపాక నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అప్పలాయగుంటలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**జూన్ 3, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 06 నుండి 15వ తేదీ వరకు జరుగనున్నాయి. జూన్ 06వ తేదీ సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు నిర్వహించారు. ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు సూర్యకుమారాచార్యులు, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. వాహన సేవల వివరాలు 07-06-2025 ధ్వజారోహణం పెద్దశేష వాహనం 08-06-2025 చిన్నశేష వాహనం, హంస వాహనం 09-06-2025 సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం 10-06-2025 కల్పవృక్ష వాహనం, శ్రీవారి ఆర్జిత కల్యాణోత్సవం, సర్వభూపాల వాహనం 11-06-2025 మోహినీ అవతారం, గరుడ వాహనం 12-06-2025 హనుమంత వాహనం, గజ వాహనం 13-06-2025 సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం 14-06-2025 రథోత్సవం, అశ్వవాహనం 15-06-2025 చక్రస్నానం ధ్వజావరోహణం

ఆలయ విశిష్టత : సుమారు వేయి ఏళ్లకు పైగా చారిత్రక ప్రసిద్ధి ఉన్న కార్వేటినగర ప్రభువుల పాలనలో శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి అప్పలాయగుంట ఆలయం ఉండినట్లు, తిరుమల, తిరుపతి, తిరుచానూరు ఆలయ ఉత్సవాలు, ఊరేగింపుల తరహాలో అప్పలాయగుంట ఆలయ మునందు కూడా కార్వేటినగర ప్రభువులు ప్రధానపాత్ర పోషించి ఉత్సవాలు, ఊరేగింపులు నిర్వహించినట్లు శాసనాధారాలు తెలియజేస్తున్నాయి. స్థల పురాణం: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి నారాయణ వనంలో ఆకాశరాజు కుమార్తె శ్రీ పద్మావతీ దేవిని వివాహం చేసుకుని తిరుమలలోని వకుళామాత ఆశ్రమానికి వెళుతూ మార్గమధ్యంలో శ్రీ సిద్దేశ్వర స్వామి వారి తపస్సును మెచ్చి, ఆయన కోరిక మేరకు ప్రసన్నుడై అక్కడ అభయ హస్తముతో వెలసినట్లు తెలియుచున్నది. ఈ ఆలయం తూర్పు ముఖముగా నిర్మింపబడి, గర్భాలయం నందు శ్రీ ప్రసన్న వేంకటేశ్వం స్వామి మూలమూర్తి చతుర్భుజుడై శంఖుచక్రాలు ధరించి, కటిహస్తం మరియు అభయహస్త ముద్రతో ప్రసన్నుడై ఉంటూ శ్రీదేవి, భూదేవి, చక్రత్తాళ్వారు, విష్వక్సేనులు, బాష్యకారుల ఉత్సవ విగ్రహాలు కలిగియున్నారు. గర్భాలయానికి నైరుతిమూలలో శ్రీపద్మావతి అమ్మవారి ఆలయము, వాయువ్యమూలలో శ్రీగోదాలక్ష్మి అమ్మవారి ఆలయం స్వామివారికి అభిముఖముగా గరుత్మంతుల వారి విగ్రహము వెలసియున్నది. ఆలయ వెలుపలి ప్రాకారానికి ఎదురుగా సుమారు 100 గజాల దూరంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఆలయం ఉన్నది. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు, రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. జూన్ 10వ తేదీ సాయంత్రం 4.30 - 6.30 గంటల మధ్య స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. రూ.500/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక అప్పం బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

## కొప్పిశెట్టి వెంకటేష్‌ని కలిసిన మూలపర్ర ఏపీఐఐసీ నిర్వాసితుల బాధితులు




**అనకాపల్లి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి** : సమస్యను హోం మంత్రి అనిత దృష్టికి వెళ్లి పరిష్కరిస్తానని హామీ నక్కపల్లి, హోం మంత్రి అనితమ్మ ప్రధాన అనుచరుడైన కొప్పిశెట్టి వెంకటేష్ నక్కపల్లి మండల టీడీపి అధ్యక్షుడిగా పనిచేసి కార్యకర్తల కష్టాల్లో పాలు పంచుకుంటూ,వారి సమస్యలను పరిష్కరించడంతో ప్రజా మన్ననలు పొందిన ఆయన సేవలు మండలానికే పరిమితం కాకుండా నియోజవర్గ నాయకులకు,కార్యకర్తలకు చేదోడుగా ఉండాలని ఇటీవల నిర్వహించిన మహానాడులో నియోజవర్గ టిడిపి కన్వీనర్ గా హోం మంత్రి అనిత ప్రకటించారు.సోమవారం నక్కపల్లిలో టీడీపీ పార్టీ నియోజక వర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ని వేంపాడు రెవెన్యూ పరిధి, అమలాపురం పంచాయితీ శివారు మూలపర్ర గ్రామ ఏపీఐఐసీ నిర్వాసితులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఇచ్చిన గ్రామ కంఠం సర్వే నంబర్ 383/5,మరియు రాస్తా 386/1 సర్వే నంబరులో ఉన్న ఇళ్లకు నష్టపరిహారం సరిగా కట్టలేదని వాపోతూ వినతి పత్రం అందజేశారు.10 లక్షలు ఉన్న ఇంటికి 34 లక్షలు రికార్డు చేశారని,మరికొన్ని ఇళ్ళకి 8 లక్షల విలువ ఉన్న చాలా తక్కువ విలువ 3.50 లక్షలు మరియు 4 లక్షలు రికార్డు చేశారని తెలిపారు.5 లక్షలు విలువ గల ఇంటికి 1 లక్ష రూపాయలు రికార్డు చేసారని చెప్పడంతో మరల రీ సర్వే చేసి న్యాయం చేయమని మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెళ్లి అయిన ఆడపిల్లలకి కూడా వర్తింపచేయాలని ఆయనని కోరారు. వెంకటేష్ వెంటనే స్పందిస్తూ హోం మంత్రి అనిత దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదపూడి శంకరరావు,ఉప సర్పంచ్ గంటా నరసింగరావు ,నాయకులు ఎరిపిలిఅప్పలరాజు ,నిర్వాసితులు సురకాశుల బాబ్జీ,నూకరాజు, చంటమ్మ.సత్తిబాబు,అడపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన



నానిపల్లి వారి జన్మదిన వేదికలో పాల్గొన్న మురళిరాజు

**కాకినాడ ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రతిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో నానిపల్లి చక్రయ్య కుమారుడు జాను కుమార్తె జన్మదిన వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఢ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,యాళ్ల ఏసు ,నానిపల్లి త్రిమూర్తులు ,నానిపల్లి వెంకన్న ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వెన్నుపోటుకు కేరాఫ్ చంద్రబాబు

వెన్నుపోటు పొడవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య

ప్రభుత్వ మోసాలను ప్రశ్నించేందుకే వెన్నుపోటు దినం

కూటమి పాలనలో అభివృద్ధి , సంక్షేమం శూన్యం

నేడు జరిగే వెన్నుపోటు కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి

పార్టీ శ్రేణులు,అన్నివర్గాల ప్రజలు కదలి రావాలి

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు



**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** వెన్నుపోటు రాజకీయాలు , అబద్ధపు హామీలు , మోసాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేరాఫ్ గా నిలుస్తారని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. శ్రీకాకుళం పరిధిలో తన ఛాంబర్ వద్ద ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను , విద్యార్థులను , మహిళలను , రైతన్నలను నమ్మించి మోసం చేసిన చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు నేడు బుధవారం నాడు నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమానికి పార్టీ శ్రేణులు,అన్నివర్గాల ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నప్పటికి రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం లో ఎటువంటి పురోగతి లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారని విమర్శించారు. రైతుల పంట సాగుకు భరోసా కరువైందని , విద్యార్థుల చదువుకు తల్లికి వందనం లేదని ,యువతకు ఉపాధి ఉచిత బస్సు ప్రయాణం,వీటితో పాటు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి రావడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని ఎద్దేవా చేశారు. గత వైసిపి హయంలో అన్ని వ్యవస్థలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగించకపోగా , గతంలో ఉన్న కొన్ని పథకాలకు కూటమి ప్రభుత్వం పేర్లు మార్చి అమలు చేస్తామని గొప్పలు చేపడ్డమే తప్ప ఆచరించిన పరిస్థితులు లేవన్నారు. వైసిపి హయంలో ఇంటి వద్దకే రేషన్ అందించగా , రేషన్ వాహనాలను రద్దు చేసి ప్రజలను చంద్రబాబు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజల పక్షాన నిలబడతానన్న పవన్ కళ్యాణ్ ఏమైపోయారని ప్రశ్నించారు. ప్రజల కోసం ప్రశ్నించేందుకు వైఎస్సార్సీపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉందని , కూటమి మోసాలను వెల్లడించేందుకు శ్రీకాకుళం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో నేడు ఏర్పాటు చేస్తున్న వెన్నుపోటు దినం కార్యక్రమం తో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు విద్యార్థులు , యువకులు , మహిళలు , రైతులు ,అన్ని వర్గాల ప్రజలు ప్రతీ ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి,విజయనగరం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు కిల్లి వెంకట సత్యన్నారాయణ , మాజీ జెడ్పీటీసీ,జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణ రావు,ఆమదాలవలస మాజీ పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీను , పొందూరు మాజీ ఏ.ఎం.సి ఛైర్మెన్ బాడాన సునీల్ , కూన రాజు , గురుగుబెల్లి శేఖర్ , గురుగుబెల్లి లక్ష్మణ రావు , తిర్లంగి లోఖనాదం , వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## పాలకొల్లులో వైసీపీ ఆధ్వర్యంలో నేడు వెన్నుపోటు దినం.


గాంధీ బొమ్మల సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర.

**పాలకొల్లు ప్రజా జ్యోతి ( కొట్టి రామం )జూన్ 3** కూటమినేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అధికారం లోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఇంతవరకు అమలు చేయనందుకు నిరసనగా రాష్ట్ర వైఎస్సార్సీపీ పిలుపుమేరకు పాలకొల్లులో జూన్ 4న నియోజకవర్గ స్థాయిలో వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం జరుగుతుందని నియోజకవర్గం వైసీపీ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన ఒక ప్రకటనలో తెలిపారు. పాలకొల్లు వైస్సార్సీపీ ఇన్ చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో ఈనెల 4న ఉదయం 9-30. గంటలకు పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్ నుండి పాదయాత్రగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుంటారని అక్కడ తహసిల్దార్ గారికి నిరసన వినతిపత్రం పత్రం ఇస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఎంపీపీలు, జెడ్పిటిసిలు,రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ,నాయకులు, మండల, పట్టణ,కన్వీనర్లు,పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, వార్డు ఇంచార్జ్ లు,ఎంపిటిసిలు,సర్పంచ్ లు,వార్డు మెంబర్ లు,సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, వైసీపీలోని వివిధ విభాగాల అధ్యక్షులు,వైసీపీ నాయకులు, మహిళలు కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆ ప్రకటనలో కోరారు.

## అంగరంగ వైభవంగా మోదకొండమ్మ తల్లి పండుగ..




ఆకట్టుకున్న వేషధారణలు, కోలాటాలు, బిందెల డాన్స్, మహిళా కోలాటం, మహిళా తీన్మార్.



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్,** స్టాఫ్ రిపోర్టర్ రాము గంట్యాడ మండలం : బోనంగి గ్రామ మోదకొండమ్మ తల్లి పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. మోదకొండమ్మ తల్లి అనుపోత్సవం సందర్భముగా వచ్చిన భక్తులు ముందుగా గ్రామంలోని మోదకొండమ్మ తల్లి పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శించుకుని సంప్రదాయంగా పసుపు, కుంకుమలతో పాటు చీరలు, రవికెలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేషధారణలు, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. మోదకొండమ్మ తల్లి పండుగ పురస్కరించుకుని పలువురు తల్లిని దర్శించుకుని సుమారు 5000 మందికి అన్నసంతర్పణ గ్రామ పెద్దలు మరియు ప్రజలు పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# మహిళల అభివృద్ధి తోనే సమాజాభివృద్ధి

మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్ శిక్షణా తరగతులు

మహిళల ఆర్థిక బలోపేతానికి కుట్టు మిషన్లు దోహదం చేస్తాయి

ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** మహిళలు అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి అని నమ్మిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు.మహిళలకు అన్ని రంగాల్లో స్వయం ఉపాధి కల్పనలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను ఆయన మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకువచ్చిందన్నారు. మహిళా పక్షపాతి చంద్రబాబు గతంలో కూడా మహిళలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అందులో భాగంగానే స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్ శిక్షణను అందజేస్తోందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శిక్షణ అనంతరం ప్రభుత్వం కుట్టు మిషన్లు అందజేసి మహిళలకు ఆర్థిక ప్రోత్సాహాన్ని కల్పిస్తుందని తెలిపారు.నియోజకవర్గంలో 500 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లకు అవకాశం కల్పిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరింత మహిళలకు శిక్షణ అందజేసి వారికి ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఈ కుట్టు మిషన్లు ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడి , మరికొందరికి ఉపాధి కల్పించాలని సూచించారు . మహిళలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ , జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, ఎ.ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము , మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ , చింతాడ వాసుదేవ రావు , ఎంపిడిఓ సీపాన హరిహర రావు , ఈ. ఓ.పి.ఆర్. డి పొందూరు సింహాచలం , సీనియర్ అసిస్టెంట్ జనక చక్రవర్తి ,అధికారులు , కూటమి నాయకులు , కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## బారోజోల అంగనవాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎం.పీ.డీ.వో కుమార్.



**అనంతగిరి.జూన్. 3 ప్రజాజ్యోతి న్యూస్.** రిపోర్టర్.శంకర్. మండలములో అనంతగిరి పంచాయతీ బారోజోల గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని అనంతగిరి మండల ఎం.పీ.డీ.వో కుమార్ మంగళవారం నాడు గ్రామాన్ని సందర్శించి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగనవాడి చిన్నారులకు పౌష్టిక ఆహారం వేలకు అందించాలని చిన్నారులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని. రోజువారి మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికరమైన ఆహారం అందించిన నాడే పిల్లలు ఆరోగ్యవంతులుగా కనబడతారని ఎం.పీ.డీ.వో సిబ్బందికి సూచించారుఆదేశించారు. ఎం.పీ.డీ.వో ఉపాధి హామీ మండల అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండ

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, జూన్ 03 - ప్రజాజ్యోతి** నందిగామ అగ్ని ప్రమాదంలో అన్ని పోగొట్టుకున్న కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు పట్టణ పరిధిలోని ఆరో వార్డులో నివాసం ఉంటున్న తమ్మిశెట్టి ఎలమందయ్య స్వగృహం అగ్నికి ఆహుతిఐ ఇంటిలో ఉన్న సామాను కాలిపోవడం జరిగింది అగ్ని ప్రమాద విషయాన్ని తెలుసుకున్న వెబ్ ఎమ్మెల్యే తంగరాల సౌమ్య స్థానిక ఆరో వార్డు ఇంచార్జ్ లాయర్ కరిముల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి స్థానిక ఓటమినేతలతో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు వెంటనే సంబంధిత అధికారులను ఆమె అగ్నిప్రమాదంలో దగ్ధమైన పరికరాల వస్తువు ఇంటి సామాగ్రిని అంచనాలు వేయాలని ఆదేశించారు అగ్నిమాపక శాఖ రెవెన్యూ అధికారులు సమన్వయంతో సత్వరం ఆ కుటుంబానికి మేలు జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం హామీ ఇచ్చిన రెండు గ్రామాలలో అభివృద్ధి పనులు వేగంగా చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలు..






**బాపట్ల, జూన్ 3 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కొత్తగొల్లపాలెం, చిన్నగంజాం మండలం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ ఒకటవ తేదీన నిర్వహించిన పి4 కార్యక్రమంలో భాగంగా ఎంపిక కాబడిన చిన్నగంజాం మండలంలోని కొత్తగొల్లపాలెం గ్రామానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు ఆదేశించారు. ఆ గ్రామంలో ప్రజలు కోరిన సదుపాయాల గురించి వాటి పురోగతిపై ఆయన అధికారులను ఆరా తీశారు. గృహ నిర్మాణాల కొరకు 42 మంది, ఇళ్ల స్థలాల కోసం 13 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి పొజిషన్,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేయడమైనదని చిన్నగంజాం తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసినట్లు గృహ నిర్మాణ సంస్థ అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు. గ్రామంలో 17 మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు అందాయని వాటిలో 2 పూర్తి చేసినట్లు,మిగిలిన పనులు జరుగుతున్నాయన్నారు. 304 ట్యాప్ కనెక్షన్లను జలజీవన్ మిషన్ పథకం ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గ్రామంలో 131 సోక్ పిట్స్ మంజూరైనాయని,ఆ పనులన్నీ జరుగుతున్నాయని ఆర్ డబ్ల్యు ఎస్.ఈ కలెక్టర్ కు వివరించారు. గ్రామంలో 4.48 కిలోమీటర్ల అంతర్గత సిమెంట్ రోడ్లు, బీటీ రోడ్లు కొరకు నిధులు మంజూరైనాయని, ఈ పనులను త్వరలో ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ ఎస్.ఈ జిల్లా కలెక్టర్ కు వివరించారు. పర్చూరు నియోజకవర్గంలో ఆరు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకి 25 కోట్లు ఖర్చు అవుతుందని వీటికి సంబంధించి ప్రతిపాదనలు వివరించారు. 5 కుటుంబాలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని వాటికి సంబంధించి మంజూరుకు చర్యలు తీసుకున్నట్లు పౌర సరఫల అధికారి కలెక్టర్ కు వివరించారు. బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవన పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తి అవుతాయని సర్వ శిక్ష అభియాన్ అధికారి కలెక్టర్ కు వివరించారు. కొత్త గొల్లపాలెం అభివృద్ధి పనులను అధికారులందరూ చిత్తశుద్ధితో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్.ఈ అనంతరాజు, పిడి డ్వామా విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, ఏపీ సీపీడీసీఎల్ ఈఈ మల్లిఖార్జున రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్,సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దెబోరా, చిన్నగంజాం తహసిల్దార్ ప్రభాకర్, వీక్షణ సమావేశం ద్వారా సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయినాథ్ ఆలయంలో ఘనంగా ప్రారంభమైన 24వ వార్షికోత్సవాలు



**నందిగామ, జూన్ 03 ప్రజాజ్యోతి** నందిగామ స్థానిక చెరువు బజార్ సాయి నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా మందిర 24 వార్షికోత్సవ సందర్భంగా పలు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు మంగళవారం నిర్వహించారు ఆలయ ధర్మకర్త కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ కాకడ హారతి గణపతి పూజ అఖండ ప్రతిష్టాపన మండపారాధన, పంచామృత అభిషేకాలు సామూహిక అభిషేకాలు, వేదమంత్రోచ్చారణ నడుమ గణపతి నవగ్రహ చండీ సహిత రుద్రహెూమాది క్రతువులు వేదొక్తంగా జరిగాయి మంగళవారం సాయంత్రం షిరిడి సాయినాథ్ నామస్మరణ నడుమ పల్లకి సేవ, గ్రామోత్సవం ఘనంగా జరిగింది.

## మాజీ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన ముక్కెళ్ల గిడ్డయ్య



**ప్రజాజ్యోతి తుగ్గలి** పత్తికొండ మాజీ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవమ్మను మాజీ సొసైటీ డైరెక్టర్ ఎస్సీ సెల్ నాయకులు ముక్కెల్ల గిడ్డయ్య మంగళవారము సాయంత్రము పత్తికొండ ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము దళితులపై జరుగుతున్న దాడులపై ఆమె తీవ్రంగా ఖండించినట్లు ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళితులకు అండగా నిలిచేవారని ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు. అదేవిధంగా వైసిపి నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## అనంతగిరి వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేసిన అనంతగిరి ఎమ్మార్వో మాణిక్యం.



**అనంతగిరి జూన్ 3. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్. శంకర్ ప్రభుత్వ భూములు ఆక్రమణ. నిర్మాణాలు. ప్రధాన రహదారి వెడల్పు లోభాగంగా సంబంధిత అనంతగిరి కిరాణా వ్యాపారులకు ముందస్తు సమాచారం ప్రకారం శుక్రవారం నాడు. వీ.ఆర్.ఏ ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందని అనంతగిరి మండల రెవెన్యూ అధికారి వంతల మాణిక్యం విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే మొత్తం ప్రక్రియ జరుగుతుందని. దమ్ముకు గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమించి అక్రమ నిర్మాణా లు జరిపిన. వ్యాపారుల దుకాణాలు. భవనాలను గురువారం నాడు తొలగించేందుకు శ్రీకారం చుట్టామని ఎమ్మార్వో వెల్లడించారు.

## ఇసుక అక్రమ తవ్వకాలు జరగకుండా రెవెన్యూ మరియు పోలీస్ శాఖల విధులు



**తాళ్లపూడి, జూన్ 3, ప్రజాజ్యోతిన్యూస్** కొవ్వూరు ఆర్డీవో ఆదేశాల మేరకు తాళ్ళపూడి మండలంలోని ఓపెన్ ఇసుక ర్యాంప్ నందు అక్రమ ఇసుక రవాణా జరగకుండా రాత్రి మరియు పగలు విధులు నిర్వహించుటకు రెవెన్యూ సిబ్బందిని విధులు నిర్వహించేలా ఆదేశించడం జరిగిందని ఇంచార్జ్ తాసిల్దార్ మోహన భారతి పేర్కొన్నారు. తాళ్ళపూడి మండలం ఓపెన్ ఇసుక ర్యాంప్ లు అయిన తాడిపూడి మరియు వేగేశ్వరపురం నందు ప్రభుత్వ నిబందనల ఇసుక ర్యాంప్ ల నుండి ఇసుక తవ్వకాలకు అనుమతి లేనందున ఎటువంటి ఇసుక తవ్వకాలు జరగకుండా చూడవలసినదిగా డ్యూటీలు విదించడం జరిగిందని నేను అన్నారు. ఎటువంటి అనుమతి లేని ఇసుక తవ్వకాలుజరుగకుండా చూడవలసినది గాను, ఆదేశించడమైనది .డ్యూటీక సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యము ప్రదర్శించిన యెడల తగు చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది

## స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి...

రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు.



**బాపట్ల, జూన్ 3 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కర్లపాలెం మండలం పాతనందాయ పాలెం గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయానికి విచ్చేసి స్వామివారికి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు వారం ప్రత్యేకమైన పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్న సంతర్పణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర వెంట గ్రామ పెద్ద మరియు ఆక్వా పారిశ్రామికవేత్త అక్కల రమణా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాడు గుర్తుకురాని దళితులు నేడు కుల రాజకీయాలకు అవసరమా జగన్

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, జూన్ 03 – ప్రజాజ్యోతి** దళిత ద్రోహి దళిత వ్యతిరేక పాలనకు బ్రాండ్ అంబాసిడర్ గంజాయి మాఫియా క మేనమామల జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె కార్యాలయం నుండి ఓ ప్రకటన ద్వారా మాట్లాడుతూ వైఎస్ జగన్ రెడ్డి పాలనలో దళితులు ఎదుర్కొన్న అవమానాలు, దాడులు,అన్యాయాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని,ఇప్పుడు తెనాలిలో జరిగిన ఘటనపై ఆయన స్పందన చూస్తే,దళితుల పట్ల ఉన్న అసలు ధోరణి మళ్లీ బయటపడిందని, నిజమైన బాధితులకు మొహం చూపని జగన్, నేరస్తులను పరామర్శించడం మానవత్వమా అని ఆమె ప్రశ్నించారు తెనాలిలో ఓ కానిస్టేబుల్ ను చంపేందుకు ప్రయత్నించిన గంజాయి మాఫియాతో సంబంధాలున్న రౌడీషీటర్ల ను పరామర్శించేందుకు జగన్ వెళ్లడం ఎంత దుర్మార్గమో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుర్తుకు రని కులాలు నేడు ఎందుకు అని ప్రశ్నించారు నేరస్తులను కులం పేరుతో రక్షించాలను కోవడం కేవలం కుల రాజకీయం మాత్రమే కాదని,ఇది పోలీసు వ్యవస్థను అవమానపరచడం,దళితుల గౌరవాన్ని జరిగిన లెక్కలేనన్ని దాడులలో కొన్ని ఘటనలు ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు డా సుధాకర్ అవమానం మాస్కులు అడిగినందుకు లాఠీతో కొట్టించారు.మానసిక చనిపోయారు ఆనాడు జగన్ ఒక్క మాట మాట్లాడలేదని,ఓం ప్రతాప్ హత్య కల్తీ మద్యం వ్యతిరేకంగా పోరాడిన ఓ యువ దళితుడిని హత్య చేశారు ఆనాడు జగన్ స్పందించలేదు,డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య చేసి ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ మృతదేహాన్ని ఇంటి ముందు వదిలారు నాడు ప్రభుత్వం న్యాయం చేయలేదు అతన్ని కనీసం పదవి నుంచి కూడా తొలగించలేదు,శిరోముండనం ఘటన లో పోలీస్ స్టేషన్లో దళిత యువకుడిని అవమానించారు నాడు స్పందించలేదు పైగా నిందితులను కాపాడే ప్రయత్నమే జరిగింది,నందిగామ దళితులపై దాడులు ఇళ్ల స్థలాల కబ్జాలు,మహిళలపై దాడులు,ముఖ్యంగా చదువుకుంటున్న దళిత విద్యార్థిపై మూత్రం పోసిన ఘటనలో జగన్ ఎక్కడా స్పందించలేదు కనీసం అప్పటి మొండితోక బ్రదర్స్ మందలించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు మరి ఇప్పుడు ఆ దళితులపై ఎందుకు అంత కపట ప్రేమ అని ఆమె ప్రశ్నించారు నాడు లేని ప్రేమ నేడు కుల రాజకీయాలకు మాత్రమే పనికి వస్తుందని ఎద్దేవా చేశారు దళితుల పథకాలు అన్ని అటకెక్కించిన ఘనత జగన్ కే దక్కిందని పేర్కొన్నారు నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే దళితులకు అనేక పథకాలను ప్రవేశపెట్టామని తెలియజేశారు దాడి జరిగిన వారిని పరామర్శించకుండా తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పోలీసులను తప్పు గా చిత్రీకరించేందుకు జగన్ చేస్తున్న ప్రయత్నాలు ప్రజలు గమనిస్తున్నారని తగిన మూల్యం జగన్ చెల్లించుకుంటారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు అధికారంలో ఉన్నప్పుడు కనిపించని దళితులు నేడు ఎందుకు గుర్తొస్తున్నారంటూ సూటిగా ప్రశ్నించారు.

## టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వెంకటపతికు విజయవాడలో ఘనంగా సన్మానం



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల పరిధిలోనే కొత్తపల్లి గుడిసెలకు చెందిన టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. వెంకటపతి ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులుగా నియమించడంతో మంగళవారం విజయవాడ నగరంలో జరిగిన తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ శ్రీ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు పి.వెంకటపతి మాట్లాడుతూ రాష్ట్రంలోనే గిరిజనల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ మాత్రమే కృషి చేసిందన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంవత్సరాల నుండి గిరిజనులకు అందుతున్న సంక్షేమ పథకాలు అన్నిటిని రద్దుచేసి గిరిజనులకు వెన్నపోటు పొడిచారని ఆరోపించారు. అయితే వెన్నపోటు పొడిచే అలవాటు ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వెన్నపోటు అంటూ ఆందోళన కార్యక్రమాలకి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. చేత గుర్తింపు పొందిన తుగ్గలి మండలంలో ని అన్ని తండాలకు తారు రోడ్లు వేయించిన ఘనత కేఈ కుటుంబానికి నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ఆ ప్రాంత ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గ ప్రజల నుండి మన్నలు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజన నాయకులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక తవ్వకాలు చేపడితే కఠినచర్యలు ఆర్డీవో రాణీ సుస్మిత



**తాళ్లపూడి,జూన్ 3, ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో మూడు ఇసుక రీచ్ లు కేటాయించడం జరిగిందని వాటిలో ఓపెన్ రీచ్ లలో జూన్ ఒకటవ తేదీ నుంచి కార్యకలాపాలు నిలుపుదల చెయ్యడం జరిగిందనికొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత మంగళవారం ఒక ప్రకటనలోతెలియచేసారు.
ఈక్రమంలోతాళ్లపూడిమండలం తాడిపూడి గ్రామంలో మూడు ఇసుక రీచ్ లు ఉండగా రెండు సెమీ మెకనైజ్డ్ పాయింట్స్, ఒక డిసిల్టేషన్ పాయింట్స్ కు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. జూన్ ఒకటవ తేదీ నుంచి రెండు ఓపెన్ రిచెస్ లలో ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించారాదు అని పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా తాడిపూడి గ్రామంలో నిబంధనలు పాటించకుండా ఇసుకను రవాణా చేస్తున్న ఒక లారీని సీజ్ చేసి , కేసు నమోదు చెయ్యడం జరిగిందని తెలిపారు. సంబంధిత ఓపెన్ రీచ్ పాయింట్ ఏజెన్సీ వారికి అనధికార కార్యకలాపాలు నిర్వహిస్తున్న దృష్ట్యా నోటీస్ జారీ చేయడం జరిగిందని ఆర్డీవో తెలియ చేశారు. ఓపెన్ రీచ్ లలో అక్టోబరు 15 వ తేదీ వరకుఎటువంటికార్యకలాపాలు నిర్వహించ రాదని, ఈ మేరకుమైన్స్ శాఖఆధ్వర్యంలో పత్రికా ప్రకటన విడుదల చెయ్యడం జరిగిందన్నారు

# ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి. మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి

సీఐ వైవిల్ నాయుడు

**నందిగామ, జూన్ 03 – ప్రజాజ్యోతి** సిపి రాజశేఖర్ బాబు ఉత్తరవుల మేరకు ట్రాఫిక్ ఏడిసిపి ఏవిఎల్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ఏసిపి తిలక్ పర్యవేక్షణలో హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నందిగామ పట్టణ శివారు వై జంక్షన్ దగ్గర ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుంచి రక్షణ పొందాలని నందిగామ పట్టణ సీఐ వై వి ఎల్ నాయుడు కోరారు.సీఐ వైవిల్ నాయుడు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగిన చిన్న చిన్న గాయాలతో ప్రాణాలు రక్షించుకునే పరిస్థితులు ఉంటాయన్నారు. వేల రూపాయలు పెట్టి ఫోన్ కొంటున్నాము ఆ ఫోన్ కి మనం పోచ్ రెండు వందల రూపాయలు పెట్టి చాలా జాగ్రత్తగా చూసుకుంటున్నాము కానీ మన విలువైన ప్రాణాన్ని 1000 రూపాయలు ఖర్చు చేసి హెల్మెట్ ని ఎందుకు కొనలేకపోతున్నారు మీరు అని వాహనదారుల్ని అడిగారు. దయచేసి హెల్మెట్ కొని, తలకు ధరించి ప్రయాణం చేయండి అని కోరారు. ఫైన్ కట్టే బదులు హెల్మెట్ తలకు ధరించండి ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ వాహనదారుడు ఇంటి నుండి బయలుదేరేటప్పుడు వాహనంతో పాటు హెల్మెట్ తప్పనిసరి తలకు ధరించాలని ప్రమాదం జరిగే సమయంలో హెల్మెట్ తలకు గాయం కాకుండా కాపాడుతుందని ఈ విషయంపై పలుమార్లు అవగాహన కల్పించిన మార్పు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫైన్ కట్టే బదులు హెల్మెట్ కొని తలకు ధరించమని కోరారు.ప్రమాద సమయంలో తలకు దెబ్బలు తగలడం వల్ల ప్రాణాలను కోల్పోతున్నారని దీనికి హెల్మెట్ ధరించకపోవడమే ప్రమాద కారణమన్నారు. అసిస్టెంట్ వెహికల్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణిమ నందిగామ అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ నేటి యువత వేగానికి ఇచ్చిన విలువ ప్రాణాలుకు, హెల్మెట్ ధరించేందుకు ఇవ్వడం లేదని, మరికొందరు ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతో ప్రమాదాలు బారిన పడుతున్నారని దయచేసి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లేనిచో చెప్పారు.



## సుపరిపాలన మొదలై ఏడాది రాష్ట్రానికి వైసీపీ పీడ విరగడై ఏడాది"...

దేశ అభ్యున్నతికి, నవ సమాజ నిర్మాణానికి ప్రజలు పట్టం కట్టిన రోజుని పండుగల ఘనంగా నిర్వహించుకుందాం: వాసగిరి మణికంఠ.

గత పాలన వల్ల గాడి తప్పిన రాష్ట్రానికి విముక్తి

రాజధాని లేమి సమస్య ఒక కొలిక్కి

అభివృద్ధి పథాన రాష్ట్రం, అమలులోకి సంక్షేమం



**గుంతకల్లు జూన్ 3 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐదేళ్ల వైసిపి పీడ విరుగుడై ఏడాది- సూపరి పాలన మొదలై ఏడాది,దేశ అభ్యున్న తికి,నవ సమాజ నిర్మాణానికి ప్రజలు పట్టం కట్టిన రోజుని పండుగల ఘనంగా నిర్వహించుకుం దామని గుంతకల్లు నియోజకవర్గం జనసేన బాధ్యుడు వాసగిరి మణికంఠ అన్నారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన కూటమి ప్రభుత్వం (జనసేన-టీడీపీ-బీజేపీ) ఘన విజయం సాదించి సరిగ్గా 1 సంవత్సర కాలం పూర్తవుతుం ది. జగనాసురుడి 5 సంవత్స రాల రాక్షస పాలనకు విసిగిపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నాడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నడుంబిగించారు. ఆయన సంకల్పానికి నారా చంద్రబాబు జట్టుగా,నరేంద్ర మోడీ అండ - దండ తోడై అనేక ఉద్యమాలు,పోరాటా లు మరి ముఖ్యంగా జనసేన పార్టీ చేసిన త్యాగాల ఫలితంగా 04 జూన్, 2024న ప్రజలందరి ఆశీర్వాదంతో వైసీపీని '11' సీట్లతో అతఃపాతాళానికి తొక్కి కూటమి ప్రభుత్వం '164' సీట్లతో ఘనవిజయం సాధించింది. ముఖ్యంగా దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జనసేన పార్టీ 21/21 సీట్లను గెలిచి 100% స్ట్రైక్ రేట్ తో ప్రతి ఒక్క వీరమహిళ, జనసైనికుడు సగర్వంగా తలెత్తుకునేలా కొణిదెల పవన్ కళ్యాణ్ వేసిన వ్యూహాలతో చరిత్రపుటల్లో నిలిచిపోయే విజయాన్ని సాధించుకున్నాం అన్నారు.అందువలన జనసేన పార్టీ అధినేత,ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నేడు జూన్ 4న "సుపరిపాలన మొదలయ్యి ఏడాది - పీడ విరగడై ఏడాది" అని ఒక పండుగ వాతావరణాన్ని ప్రతిబించేలా సంక్రాంతి - దీపావళి కలబోసిన రీతిలో ఎన్డీఏ కూటమి కార్యకర్తలు, నాయకులందరం కలిసికట్టుగా ముగ్గుల పోటీ మరియు బాణాసంచా కాల్చేలా గుంతకల్లు నగరంలో సంబరాలు నిర్వహించాలని తెలిపారు.కావున కూటమి పాలన మొదలై సంవత్సర కాలం పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్రానికి దక్కిన మహర్దశకు ప్రతీకగా నేడు జూన్ 4 వ తేదీన ఉదయం రంగవల్లులతో మన ముంగిళ్ల ను అలంకరించి,సాయంత్రం దీపాలను వెలిగించి సంక్రాంతి- దీపావళి కలబోసిన వేడుకను గుంతకల్లు నియోజకవర్గ వ్యాప్తంగా వీరమహిళలు, జనసైనికులు ఎన్డీఏ కూటమి శ్రేణులు జరుపుకుంటూ జయప్రదం చేయాలని అలాగే మీరు చేసిన కార్యక్రమం విస్తృతంగా సోషల్ మీడియాలో డిజిటల్ క్యాంపెయిన్ చేయాలని తెలియజేశారు.

## రైతుల శ్రేయస్సే టిడిపి లక్ష్యం



ఎమ్మెల్యే కూన రవికుమార్

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** రైతన్నల శ్రేయస్సే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం అచ్చిపోలవలస లో విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు వేయడం ద్వారా మంచి దిగుబడి సాధించవచ్చునన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను రాయితీ పై రైతులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ.డి శ్రీనివాస రావు , ఏ. ఓ బి బాబ్జీ,నాయకులు , కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## గోవులను రక్షించేది కొందరు అదే గోవులతో వ్యాపారం చేసుకునేది మరికొందరు



**పామిడి మే 2 ప్రజా జ్యోతి న్యూస్:** అనంతపురం జిల్లా పామిడి పట్టణం నందు కొందరు వ్యక్తులు గోమాతలను దైవ స్వరూపంగా భావించి హిందువుల ఇష్టా దైవంగా పూజించే కొందరు వ్యక్తులు ఉన్నారు మరి కొందరు అదే గోవులను ఇతర దేశాల వారికి మాంసం కొరకు ఎగుమతి చేస్తూ వ్యాపారం చేసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా రెండు రోజుల కిందట పామిడి బైపాస్ నందు ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా గోవులను బంధించి కంటైనర్ల ద్వారా వేరే రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుండగా కొందరు గో సంరక్షకులు వాటిని పసిగట్టి గోవులను సంరక్షించాలన్న ఉద్దేశంతో కంటైనర్లను ఆపి మరి ఆవులను వారి నుండి విడుదల చేపించారని కానీ మరికొందరు పామిడి గ్రామస్తులు కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్నటువంటి ఆవులు వారి వే అంటూ చెప్పుకొస్తూ కంటైనర్ నుండి విడుదల చేసిన ఆవులను అడ్డగించి కొందరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న ఆవులను ఒక్కొక్కరికి ఒక్కో ఆవు అంటూ అదేదో కోతులకు రొట్టె ముక్క దొరికితే అన్ని కలిసి పంచుకున్నట్టు కొందరు వ్యక్తులు ఆవులను పంచుకొని కంటైనర్లను వదిలిపెట్టారన్న ఆరోపణ గట్టిగానే వినిపిస్తోంది. హిందువుల దైవ స్వరూపంగా భావించే గోమాతలను ఈ విధంగా కొందరు దురాశపరులు సొమ్ము చేసుకోవడం కోసం ఆవులను ఎగుమతి చేస్తున్న వారిపై అధికారులు దృష్టి పెట్టి ఇలాంటి వాటికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని అదేవిధంగా ప్రతి హిందువు కూడా ఇటువంటి వాటిని ఖండిస్తూ ఏ ఒక్కరి కంటపడిన అధికారులకు వెంటనే సమాచారం అందించి గోమాతలను సంరక్షించే ప్రయత్నంలో మన వంతు మనం కృషి చేద్దామని ఇది మనందరి బాధ్యత అని కూడా కూడా పామిడి పట్టణ ప్రజలు వేడుకోవడం జరిగినది.

## కిషోర్ బాలికల దశ నుంచి మంచి నాయకత్వం నైపుణ పెంపొందించుకోవాలి: ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పవతి



**గుంతకల్లు జూన్ 3 (ప్రజా జ్యోతి):** గుత్తి ప్రాజెక్ట్ సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు మంగళవారం గుంతకల్లు పట్టణంలోని బెంచ్ కొట్టాల వీధి అంగన్వాడి సెక్షన్ 10 కేంద్రంలో కిషోర్ వికాసంలో భాగంగా కౌమారదశలో నాయకత్వం మరియు సాధికారత ప్రాముఖ్యత ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. పుష్పవతి కిషోర్ బాలికలను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి రమాదేవి మాట్లాడుతూ వేసవి సెలవుల దృశ్య దశలవారీగా మే రెండవ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిషోర్ బాలికలకు అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికల నాయకత్వం గ్రూప్ కమిటీలు కిషోర్ బాలికల దశ నుంచే మంచి నాయకత్వం నైపుణ్యాలను పెంపొందించు కోవాలని వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ సుంకమ్మ, కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగినది.

## నాటుసారాయి తాగుడం మానుదాం జీవితాన్ని కాపాడుకుందాం!



**బాపట్ల జూన్ 3 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** నవోదయం 2.0 లో భాగంగా మంగళవారం బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి. వెంకటేశ్వర్లు నాయకత్వంలో ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. బాపట్ల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్, ఈ ఎస్ టి ఎఫ్ , చిన్న గంజాం డీ-అడిక్షన్ సెంటర్, బాపట్ల రెడ్ క్రాస్ సొసైటీ మరియు వెదుల్లపల్లి పోలీస్ సిబ్బంది సంయుక్తంగా పాల్గొన్నారు.వెదుల్లపల్లి నుండి స్టువర్టుపురం వరకు 'ప్రచార రథం' ద్వారా నాటుసారాయి తాగుడం వల్ల కలిగే అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రచార రథంతో పాటు కళాజత ప్రదర్శనలూ నిర్వహించారు. అనంతరం బేతపూడి మరియు స్టువర్టుపురం గ్రామాల్లో అవగాహన సదస్సులు జరిగాయి.ఈ కార్యక్రమాల్లో ఎక్సైజ్ అధికారి బి. వెంకటేశ్వర్లు నాటుసారాయి తయారీ, విక్రయంపై చట్టపరమైన పరిణామాలు వివరించారు. అలాగే గ్రామస్తులను నాటుసారాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఎవరైనా నాటుసారాయి తయారీ లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం ఉంటే, దయచేసి క్రింద పేర్కొన్న నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ,ఉంచుతామని తెలియజేశారు. సంప్రదించవలసిన నెంబర్లు 9440902478 బాపట్ల ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి గీతిక , 9000393199 బాపట్ల సబ్ ఇన్స్పెక్టర్, డి ప్రభుదాస్ సమాచారం ఉన్న యెడల ఈ నెంబర్లకి ఫోన్ చేసి తెలుపగలరని ఎక్సైజ్ శాఖ సిఐ గీటిక ఈ సందర్భంగా తెలియజేశారు

## భూ సర్వేంంంంలో భూములు కోల్పోయిన దంచర్ల గ్రామం దళిత రైతులకు న్యాయం చేయండి



ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గుంతకల్లు రెవిన్యూ డివిజన్ మెంబర్ డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్

**గుంతకల్లు జూన్ 3 (ప్రజా జ్యోతి):** 2023 సంవత్సర ములో దంచర్ల గ్రామం నందు నిర్వహించిన భూ సర్వే లో భూములు కోల్పోయిన దంచర్ల గ్రామం దళిత రైతులకు న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గుంతకల్లు రెవిన్యూ డివిజన్ మెంబర్ డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం పేర్కొన్నా రు.మంగళవారం గుంతకల్లు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్,డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, సభ అధ్యక్షత వహించగా కార్యక్రమం ప్రారంభంలో ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కు మృతికి మౌనం పాటించడం జరిగింది.అనంతరం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులను దాడులు అరికట్టేందుకు చట్టాలు మరియు నియమాల అమలను పర్యవేక్షించేందుకు వంటి వాటిలోఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ విశేషంగా కృషి చేస్తుందని,దంచర్ల గ్రామ పంచాయతీ నందు 1972 సంవత్సరంలో దాదాపు 32 మంది ఎస్సీ కుటుంబాలకు 66 ఎకరాల భూమిని ఆన్ రిజర్వుడ్ కింద కేటాయించి సాగు చేసుకునేందుకు వారి జీవనాధారం కొరకు కేటాయించడం జరిగిందని, 2023లో సంవత్సరంలో జరిగిన భూ సర్వే కింద రెవిన్యూ అధికారులు భూములు కొలవడానికి రైతులకు ఆంక్షలు విధించడం జరిగిందని,ఇది ఫారెస్ట్ ల్యాండ్ అని (అటవీ భూమి అని) చెప్పడం బాధాకరమని 51 సంవత్సరాలు సాగు చేసుకు న్న రైతులు ఇప్పుడు రోడ్డున పడ్డారని వారికి న్యాయం చేసి దేశానికి రైతు రాజు అన్నదాత అన్న రైతన్నను కాపాడుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి వారికి న్యాయం చేయాలని పేర్కొన్నా రు.అలాగే నెలగొండ గ్రామంలో షెడ్యూలు కులాలకు చెందిన రైతును పొలాల్లోకి రాస్తా ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు.అలాగే ధోని ముక్కల రోడ్లో ఉన్న ఇళ్ల స్థలాల విషయాల్లో ఇప్పటికీ ప్రజలకు నకిలీ పట్టాలేవో ఒరిజినల్ పట్టాలేవో తెలియ కుండా గందరగోళంతో సతమతమవుతున్నారని దళారుల చేతుల్లో మోసపోతు న్నారని వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విడపనకల్లు మండలం హావలిగే గ్రామం లో కులం పేరుతో దూషించిన వారి పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.షెడ్యూల్ క్యాస్ట్ షెడ్యూల్ తెగులుకు చెందిన విద్యార్థులు డ్రాపోర్ట్స్ కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యా హక్కు చట్టం కింద 25 శాతం వారికి ఉచిత విద్య అందేలా చూడాలని పేర్కొన్నారు.1950 రాజ్యాంగ ఉత్తరాలు ప్రకారం ఎస్సీ ఎస్టీలు మతం మారిన ఆచారాలు కొనసాగిస్తున్న వారి యొక్క కుల హెూదా కోల్పోతా రని విషయం తెలియక ఉన్నారని వారికి అవగాహన సదస్సు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు గజ రాంపల్లి సాకే గోవిందు,కావలి గోవిందు, గుంతకల్లు వన్ టౌన్ సిఐ, టూ టౌన్ సీఐ, రూరల్ సీఐ కసాపురం ఎస్ఐ వివిధ మండలాలకు చెందిన ఎంపీడీవోలు,ఎమ్మార్వోలు ఎంఈఓ లు పాల్గొన్నారు.

## ఏ కేసునైనా ఛాలెంజ్‌గా తీసుకొని చేదించే సత్తా బేతంచెర్ల పోలీసులకే సాధ్యం



**బేతంచెర్ల : జూన్ 03( ప్రజా జ్యోతి)** బేతంచర్ల పట్టణంలో గత నెల 25 తేదిన రమ్యా వైన్స్ లో షట్టర్ ను కట్ చేసి లోపలికి ప్రవేశించి క్యాష్ కౌంటర్ లో ఉన్న 3,99,000 రూపాయల నగదును దొంగిలించిన కేసు లో, నిన్నటి దినము 02.06 2025 వ తేదీన సాయంత్రము 6.00 గంటలకు ఈ కేసులో దొంగతనము చేసిన ముద్దాయి ఆలమూరు హాసన్, వయస్సు.24 సం లు, తండ్రి. ఎ. పీరయ్య చాగలమర్రి గ్రామం మరియు మండలము, అను వ్యక్తిని సిమెంట్ నగర్ గ్రామం నందు గల కమ్యూనిటీ హాల్ ఎదురుగా ఉన్న ముద్దాయిని , సీఐ డి. వెంకటేశ్వరరావు , తమ సిబ్బందితో అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుంచి 3,71,570 రూపాయల నగదు మరియు దొంగతనానికి ఉపయోగించిన కట్టర్ ను స్వాధీనంలోకి తీసుకొని ఆ వ్యక్తిని అరెస్టు చేసి డోన్ కోర్టు లోని జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ దెగ్గర హాజరు పరిచినట్లు బేతంచెర్ల సీఐ డీ. వెంకటేశ్వరరావు తెలిపారు. పోలీస్ సిబ్బంది. ఎమ్. గురు బాబు , రాజు నాయక్ ,రాఘవేంద్ర , సుబ్బారాయుడు , దస్తగిరి , సురేషు , వెంకటేశ్వర్లు

# అమ్మవారి పండుగను విజయవంతంగా నిర్వహించాలి

పండుగలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి
అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు పట్టణంలో ఈ నెల తేదీ 16,17,18 తేదీలలో నిర్వహించనున్న శ్రీ పొందూరు పైడితల్లి అమ్మవారి పండుగను విజయవంతంగా నిర్వహించాలని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఈ మేరకు పొందూరు మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ ఏర్పాట్లు, చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివిధ శాఖల అధికారులను ,పండుగ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొందూరు పట్టణంలో ఎన్నో ఏళ్ళ తరువాత నిర్వహిస్తున్న పైడితల్లి అమ్మవారి పండుగ ప్రతీ ఒక్కరికీ గుర్తుండిపోయేలా వైభవంగా నిర్వహించాలన్నారు. ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, సమర్ధవంతంగా పనిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని తెలిపారు. త్రాగునీరు , పరిశుభ్రత , పారిశుధ్యం , భద్రత ,ట్రాఫిక్ నియంత్రణ , విద్యుత్ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేకమైన దృష్టి వహించాల్సిన అవసరం ఉందన్నారు. పండుగలో లక్షలాది మంది పాల్గొనే అవకాశం





ఉన్నందున లా అండ్ ఆర్డర్ సమస్యలు ,ట్రాఫిక్ సమస్యలు తదితర సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పండుగ నిర్వహణ లో చేపట్టబోయే కార్యక్రమాలు , ఏర్పాటు చేయవలసిన పనుల గురించి ఒక ప్రణాళికాబద్ధంగా రూపొందించుకుని పనిచేయాలన్నారు .ట్రాఫిక్ సమస్య పై దృష్టి పెట్టాలని సి. ఐ సత్యన్నారాయణ కు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా అవకాశం ఉన్నవారు జమరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస ,ఆర్.డబల్యూ. ఎస్ డి.ఈ సుబ్బలక్ష్మి , ఏ.ఈ ఎం.వి.కె నాయుడు ,పంచాయతీ ఈ. ఓ కింతలి మోహన్ బాబు , ప్రజా ప్రతినిదులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,కూన వెంకట సత్యనారాయణ , ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,పండుగ కమిటీ సభ్యులు అనకాపల్లి శ్రీనివాస రావు , కోరుకొండ విజయ్ కుమార్ , లాయర్ రంగారావు ,అనకాపల్లి శివ కుమార్ , కాలెపు శ్రీనివాస రావు ( కె.వి.ఆర్ ), కోరుకొండ రాజశేఖర్ , యర్రా సతీష్ , అప్పలస్వామి , దండా మురళీ , పూండ్రు రామకృష్ణ , రాయపిల్లి రాంబాబు , అనకాపల్లి చిన్న , అనకాపల్లి భవాని , ఎం.ఈ. ఓ 2 పట్నాన రాజారావు ,పాలిశెట్టి సూర్యం, మహిళా పోలీసులు , సచివాలయం సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసిన... డీలర్లు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 3** ప్రభుత్వ ఆదేశాలు మేరకు జూన్ 1 నుండి 15 తారీకు వరకు రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే దివ్యాంగులకు,65 సంవత్సరలు నిండిన వృద్ధులకు పోలవరం మండలంలో 35 రేషన్ షాపుల డీలర్లు వారి ఇంటి వద్దకు వెళ్లి రేషన్ బియ్యాన్ని, పంచదారను అందజేయడం జరిగిందని. పోలవరం మండల తహసీల్దార్ సాయిరాజు,తెలిపారు.

## నాడు నేడు పనులపై అధికారులతో సమీక్ష



**పొందూరు , ప్రజా జ్యోతిన్యూస్ :** ఫేజ్ 2 నాడు నేడు పనులపై అధికారులు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , ఇంజనీరింగ్ అధికారులు , మండల విద్యాశాఖ అధికారులతో ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ పొందూరు లో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి వెంకటరావు గైహాజరు కావడం పై ఆయన మండి పడ్డారు. మండలంలో నాడు నేడు పనులపై అత్యంత ఆరోపణలు ఎదుర్కొంటున్న హెచ్.ఎం వెంకట్రావు ఎందుకు గైహాజరు అయ్యారని ఎం.ఈ. ఓ లను ప్రశ్నించారు. పొందూరు నాడు నేడు పనులపై ,పిఎంశ్రీ పనులపై పూర్తిస్థాయి నివేదిక అందించాలని విద్యాశాఖ ,ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , పి. ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ , పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ రే గి డి లక్ష్మీ , చింతాడ వాసుదేవరావు ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు సన్నద్ధం

**నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో తెలంగాణ సిద్ధాంత కర్త కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేస్తామని విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం భవన కమ్యూనిటీ హాల్ చైర్మన్ కురుమిళ్ళ సుదర్శన్ చారి అన్నాడు.నర్సంపేట డివిజన్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ చారి మాట్లాడుతూ,మల్లంపల్లి రోడ్డు డివైడర్ పై విశ్వకర్మ కుల బాంధవుడు,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన జాతిపిత ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ సార్ కౌస విగ్రహాన్ని ప్రతిష్టాపన గత కొద్ది కాలం నుండి కుల సంఘం నాయకులు ప్రముఖ మేధావులు ఆలోచన నిర్ణయాల మేరకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అనుమతితో జూన్ 21 22 రోజులలో విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరుగుతుందని తెలిపాడు. అన్ని మండలాల కుల బాంధవులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## జూబ్లీహిల్స్ లో పర్యటించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

జూబ్లీహిల్స్ అసెంబ్లీ, వెంగల్ రావు నగర్, శ్రీనగర్ కాలనీ డివిజన్ లోని వివిధ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వివిధ బస్తీ వాసులతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. కాలనీల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా స్థానిక బస్తీ ప్రజలు తాగునీరు, విద్యుత్, కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను మంత్రి దృష్టికి తేవడంతో వెంటనే సమస్యలను పరిష్కరించాలని తన వెంట ఉన్న సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా మీడియాతో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు ప్రజలతో బస్తీ వాసులతో మాట్లాడుతున్నప్పుడు అనేక సమస్యలు నా దృష్టికి వచ్చాయి ముఖ్యంగా కాలనీల్లో వీధిలైట్ల సమస్య తీవ్రంగా ఉంది, తాగునీటి సమస్య కూడా ఉందని స్థానిక బస్తివాసులు చెప్తా ఉన్నారు అయితే వీటిని పూర్తి చేయమని అధికారులను ఆదేశించాను కానీ నిధుల కొరత ఉందని అధికారులు స్వయంగా చెప్తున్నారు

# వెన్నుపోటుకు కేరాఫ్ వైసిపి


ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి సమాధి కట్టారు
వైసిపి వెన్నుపోటు దినం కన్నా వర్ధంతి చేసుకోవాలి
ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** వెన్నుపోటు కు కేరాఫ్ వైసిపి అని , వెన్నుపోటు దారుడు జగన్మోహన్ రెడ్డి అని ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి. యూ .సి చైర్మెన్ కూన రవికుమార్ విమర్శించారు. పొందూరు మండల కేంద్రంలో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్యాక్షన్ మెంటాలిటీ కలిగిన వ్యక్తి గత ఐదేళ్ళు ఆంధ్ర రాష్ట్రాన్ని పాలించారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి 2024 ఎన్నికల్లో ప్రజలు బ్యాలెట్ రూపంలో సమాధి కట్టారన్నారు. వైసిపి నేతలు వెన్నుపోటు దినం చేయడం కంటే ప్రథమ వర్ధంతి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. వెన్నుపోటు కు ప్రతిరూపమైన జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు ను వెన్నుపోటు దారుడని పలకడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన ఎదుగులకు కారణమైన కాంగ్రెస్ పార్టీని ,తనను భుజాలపై ఎత్తుకుని పెంచిన బాబాయ్ ను వెన్నుపోటు పొడిచి కత్తిపోటుకు గురి చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆస్తి కోసం తల్లి ,చెల్లిని వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ఎవరైనా



ఉన్నారంటే అది వైకాపా అధినేత జగనే అని విమర్శించారు .రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని ప్రజలు తమ ఓటుతో వదిలించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిల పల్లి రామ్మోహన్ ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , ఎ.ఎం.సి మాజీ చైర్మన్ అన్నెపు రాము ,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల దీక్షకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సంఘీభావం



**బేతంచెర్ల : జూన్ 03( ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండల పరిధిలో సిమెంట్ నగర్ లోని పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షకు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి సతీమణి డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మంగళవారం పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. యాజమాన్యం దిగొచ్చేవరకు మీ దీక్షలను కొనసాగించాలని , అందుకు తమ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య , పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి , తిరుమలేశ్ చౌదరి , జావాజ్ వెంకటేశ్వర్లు , పాల శేఖర్, సిమెంట్ నగర్ టిడిపి రాముడు , నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి లొడ్డశేఖర్ , ఆర్ఎస్ రంగాపురం టిడిపి నాయకులు వారల రాముడు ,లొడ్డ రామమద్దయ్య ,ఐటిడిపి మరికుంట మాధవ్ ,టిడిపి నాయకులు ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కుసుమ క్రీడా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



మంత్రి నిమ్మల రామానాయుడు.
ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను కూడా వెలికి తీయాలి.

**పాలకొల్లు జూన్ 3 ప్రజాజ్యోతి ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరూ లాంగ్ జంప్ ఛాంపియన్షిప్ క్రీడాకారిని రావాడ కుసుమను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో లాంగ్ జంప్ క్రీడ లో ఛాంపియన్షిప్ సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం గ్రామానికి చెందిన రావాడ కుసుమను అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు అందరూ కేవలం పాఠాలు చెప్పడానికే పరిమితం కాకుండా విద్యార్థుల ప్రతిభ ని కూడా వెలికి తీసే విధంగా కృషి చేయాలని కోరారు. వీరవాసరం మండల పరిషత్ మెయిన్ స్కూల్లో మూడవ తరగతి చదువుతున్న కుసుమ ప్రతిభను ఆ పాఠశాల స్పోర్ట్స్ స్కూల్లో జాయిన్ చేసి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఎన్నో జాతీయస్థాయి పథకాలు, అవార్డులు రివార్డులు పొందిన కుసుమను, ఆమెను ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు రమేష్ ను మంత్రి నిమ్మల దుస్సాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ కుసుమ బెంగళూరులో 2023లో జరిగిన లాంగ్ జంప్ ఈవెంట్లో, చండీగఢ్ పంజాబ్లో సీనియర్ అండర్ 23 ఈవెంట్ లో జాతీయ అథ్లెట్ గా ఛాంపియన్షిప్ సాధించిందని వివరించారు. త్వరలో జపాన్ లో జరగబోయే ఏషియన్ గేమ్స్ లో కూడా కుసుమ పాల్గొనబోతోందని ఉపాధ్యాయుడు రమేష్ వివరించారు.విద్యార్థులందరూ కూడా లాంగ్ జంప్ ఛాంపియన్షిప్ క్రీడాకారిని రావాడ కుసుమ ను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో లాంగ్ జంప్ క్రీడ లో ఛాంపియన్షిప్ సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం గ్రామానికి చెందిన రావాడ కుసుమను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల ల లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు అందరూ కూడా కేవలం పాఠాలు చెప్పడానికే పరిమితం కాకుండా విద్యార్థుల ప్రతిభ ని కూడా వెలికి తీసే విధంగా కృషి చేయాలని కోరారు. వీరవాసరం మండల పరిషత్ మెయిన్ స్కూల్లో మూడవ తరగతి చదువుతున్న కుసుమ ప్రతిభను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవల్లి రమేష్ గుర్తించి హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో జాయిన్ చేసి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఎన్నో జాతీయస్థాయి పథకాలు, అవార్డులు రివార్డులు పొందిన కుసుమను, ఆమెను ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు రమేష్ ను మంత్రి నిమ్మల దుస్సాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ కుసుమ బెంగళూరులో 2023లో జరిగిన లాంగ్ జంప్ ఈవెంట్లో, చండీగఢ్ పంజాబ్లో సీనియర్ అండర్ 23 ఈవెంట్ లో జాతీయ అథ్లెట్ గా ఛాంపియన్షిప్ సాధించిందని వివరించారు. త్వరలో జపాన్ లో జరగబోయే ఏషియన్ గేమ్స్ లో కూడా కుసుమ పాల్గొనబోతోందని ఉపాధ్యాయుడు రమేష్ వివరించారు.

## రేషన్ దుకాణాల ద్వారానే ఒకటి నుండి 15వ తేదీ వరకు నిత్యవసరుకులు పంపిణీ



వృద్ధులకు వికలాంగులకు దీర్ఘకాలిక వ్యాధీగ్రస్తులకు డీలర్ల ద్వారా ఇంటి వద్దకే పంపిణీ

**గుంతకల్లు జూన్ 3 (ప్రజా జ్యోతి):** మంగళవారం గుంతకల్లు తహసిల్దార్ వారి కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రేషన్ కార్డుదారులకు యం డి యు వాహనాల ద్వారా కాకుండా రేషన్ దుకాణాల ద్వారానే జూన్ ఒకటో తారీకు నుంచి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సరుకులను రేషన్ కార్డ్ దారులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 65 సంవత్సరా లు పైబడిన వారికి వికలాంగు లకు మరియు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రతి నెల 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మధ్యాహ్నం 12.00 గంటల నుంచి 4.00గంటల మధ్యలో వారి ఇంటి వద్దనే వేలిముద్రను సేకరించి వారి ఇంటికే ప్రభుత్వం వారి ద్వారా మంజూరు కాబడిన నిత్యవస ర వస్తువులను ఇవ్వడం జరుగుతుంది, గుంతకల్లు మండలం పరిధిలో 3222 మంది కార్డ్ దారులకు ఇంటి వద్ద సరుకులు తీసుకునే వేసులుబాటును ప్రభుత్వం వారు కల్పించారని,అదేవిధం గా రేషన్ షాపుల వద్ద కార్డుదా రులు గుమి కూడకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సచివాలయ సిబ్బంది ద్వారా పర్యవేక్షించడం జరుగుతుం దని ఈ మేరకు నియామకాలు కూడా జరుపబడునని తెలిపినారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా కూడా ప్రభుత్వం వారు రేషన్ కార్డు దారులకు ఏ విధంగా పంపిణీ కార్యక్రమం జరుగుతున్నది మరియు ఇతర వివరములపై ప్రజల నుంచి వారి స్పందన తీసుకోవ డం జరుగుతుందని పై విషయాలను ప్రజలకు విస్తృత నగా ప్రచారం చేయడంలో భాగంగా మండలం పరిధిలో దండోరా మరియు మైక్ అనౌన్స్మెంట్ కూడా ఇవ్వడం జరుగుతుందని సమావేశంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల తహసిల్దార్ రమాదేవి,డిటి నారాయణ స్వామి మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# యోగాను ప్రతిరోజు అభ్యాసనం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుంది





మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

**పోడూరు / పెనుగొండ జూన్ 3,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** యోగాను రోజువారీ దినచర్యలో భాగంగా చేసుకోవడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి ఉల్లాసం ఉందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ మండల కేంద్రంలోని చారిత్రాత్మకమైన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం ఆవరణ నందు యోగాంధ్ర లో భాగంగా సుమారు రెండు వేల మందితో నిర్వహించిన యోగా అభ్యాసన కార్యక్రమంలో మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారిణి మరియు యోగ మాస్టర్ ట్రైనర్ బి.శిరీష, ఆయుష్ శాఖ యోగా గురువులు బడుగు చంద్రశేఖర్, పడాల రామచంద్రారెడ్డి యోగ విశిష్టతను వివరిస్తూ చెప్పిన ఆసనాలను వారు ఆసనాలను వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. యోగపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన వశిష్ట గోదావరి వలందలరేవు ఒడ్డు న మే 27న యోగాంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామన్నారు. పెనుగొండలో నిర్వహించిన కార్యక్రమంలో రెండు వేల మంది వరకు భాగస్వాములై విజయవంతం చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఒక అరగంట వారి వారి రోజువారి ప్రణాళికలో యోగాను చేస్తే మానసిక ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా చేసే పనిలో ఆటంకాలు లేకుండా చేసుకోవచ్చునని తెలిపారు.అందరూ యోగాని తమ జీవితంలో భాగం చేసుకుంటూ ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, దాని ద్వారా ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. ప్రజలు తమ జీవన విధానంలో యోగాను భాగంగా చేసుకుని ఆరోగ్యమైన జీవనం సాగించాలన్నారు. ఆరోగ్యానికి ఒక్కొక్క ఆసనం ఒక మాత్రలా పనిచేస్తుందన్నారు. ప్రాణాయామం, భ్రమరి ఆసనాల ద్వారా తక్షణ ఫలితం కనిపిస్తుందని, మిగతా ఆసనాలు ఒకటి, రెండు రోజుల్లో ఫలితాలను ఇస్తాయన్నారు. యోగ సాధన అనేది మనస్సును లగ్నం చేయడంతో పాటు ఏకాగ్రత పెంపొందడంతో పాటు మనిషి జీవన విధానంలో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఇంతమంచి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగాను జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు. జూన్ 21వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 5,800 మంది యోగా శిక్షకులు ఉన్నారని, సమయం దొరికినప్పుడు ప్రతి ఒక్కరూ యోగ చేయాలన్నారు.ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్ ను నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21న వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర కార్యక్రమానికి 5 లక్షల మంది ప్రజలు పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా భారత ప్రభుత్వ ప్రతిపాదనతో 2014 సంవత్సరంలో 170 దేశాల ఆమోదంతో ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడం జరిగిందన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు ఆయన వివరించారు. యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంకావాలన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ యోగ యొక్క ప్రాధాన్యత తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నెలరోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగాచేసుకోవాలన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 7.84 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు యోగ పై శిక్షణ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో మరియు ప్రతి పట్టణ కేంద్రాల్లో యోగ రోడ్డును నిర్ధారించి ప్రతి రోజూ యోగ సాధన చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యోగ ప్రోటోకాల్ ప్రకారం యోగాంధ్ర క్యాంపెయిన్ జరుగుతున్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలోని వశిష్ట గోదావరి వందల రేవు నందు మే 27న యోగ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. జూన్ 9న భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం, జూన్ 16 పేరుపాలెం బీచ్ ఇలా 4 పర్యాటక ప్రదేశాలను యోగాంధ్ర కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. జూన్ 19న ప్రత్యేకంగా 5 వేల మందితో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. జూన్ 9వ తేదీన భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద నిర్వహించే యోగ అభ్యసన కార్యక్రమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ డా.శ్రీ వేద, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ.వి అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, తహసిల్దార్ జి.అనిత కుమారి, ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి, గ్రామ సర్పంచ్ నక్కా శ్యామల సోనీ, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు చరిత్ర వైసీపీకే అంటున్న ఎమ్మెల్యే సత్యప్రభ



**అన్నవరం జూన్ 3 ప్రజాజ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జూన్ 4ను వెన్నుపోటు దినం గా నిర్వహిస్తామన్న ప్రకటనపై తీవ్రంగా విరుచుకుపడ్డారు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ. మంగళవారం ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తల్లికి, చెల్లికి వెన్నుపోటు... బాబాయిపై గొడ్డలివేటు వేసిన చరిత్ర సీఎం జగన్‌దే" అంటూ మండిపడ్డారు. ప్రజలు వారిని భూస్థాపితం చేసినా వైసీపీ నేతల్లో బుద్ధి రాలేదు. రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిపోయి ఏడాది పూర్తయిందని, ఇప్పుడు ప్రజలు స్వేచ్ఛగా శ్వాస తీసుకుంటున్నారు" అని ఆమె అన్నారు. కూటమి పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ మాత్రం డ్రామాలు ఆడుతోందని ఆమె ఆరోపించారు. అవిశ్రాంత అబద్ధాల వల్ల ప్రజల్లో విసుగు మద్యం, ఖనిజ, క్వార్జ్ స్కాంల్లో చిక్కుకున్న వైసీపీ నేతలు ప్రజల దృష్టి మరల్చేందుకు వెన్నుపోటు అనే నాటకం ఆడుతున్నారు" అని ఎమ్మెల్యే అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో వేధింపులు ఎదుర్కొన్నారని, ఉద్యోగాల విషయంలో మోసం చేసి యువతపై వెన్నుపోటు పొడిచారని పేర్కొన్నారు. వెన్నుపోటు దినం నిర్వహించడమే హాస్యాస్పదం: సమాజంలో అన్ని వర్గాలపై వెన్నుపోటులు పొడిచిన పార్టీ, రేపు వెన్నుపోటు దినం అంటోందంటే అది ప్రజలను మోసం చేయడానికి మరో ప్రయత్నం అని విమర్శించారు.ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి కరెన్సీ నోట్ల మాలతో ఘన సత్కారం...



**జూన్ 3, తిరుపతి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి)** తిరుపతి రూరల్ లింగేశ్వర్ నగర్ గ్రామపంచాయతీ కి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించారు. దివాకర్ రెడ్డి గారి నిలువెత్తు చిత్రపటాన్ని బహుకరించి బెంగళూరు నుంచి ప్రత్యేకంగా చేయించిన కరెన్సీ నోట్ల మాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తనపై అంతులేని అభిమానాన్ని చాటుతున్న నాయకులకు మహిళలకు ఎల్లవేళలా అండగా ఉంటానని దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగేశ్వర్ నగర్ గ్రామపంచాయతీ కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టి రాయల్, లతమ్మ, సన్నీ రాయల్, శివా రాయల్, జస్వంత్, మురళి పెద్ద ఎత్తున యువకులు మహిళలు పాల్గొన్నారు.

## అధ్వానంగా జ్యోతి క్షేత్రం రహదారి



**బద్వేల్ జూన్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం అవధూత కాశి నాయన మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జ్యోతి క్షేత్రం. ఈ క్షేత్రంలో అవధూత కాశినాయన ఆశ్రమం ఎంతో ప్రసిద్ధిగాంచింది. నిత్య అన్నదానం జరుగుతూ రాష్ట్రంలోనే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు ప్రాంతాలలో ఎంతో మంది భక్తులు జ్యోతి క్షేత్రం మహిమ తెలుసుకుని క్షేత్రాన్ని సందర్శిస్తుంటారు. నిత్యం ఎంతో మంది ప్రయాణికులు, జ్యోతి క్షేత్రానికి వచ్చే భక్తులు ప్రయాణించే రహదారి అధ్వాన్నంగా తయారైపోయింది. చినుకు పడితే చాలు బురదమయమై ప్రయాణం ఎంతో కష్టంగా ఉంటుంది. ఈ దారిలో ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇలాంటి పవిత్ర క్షేత్రానికి వెళ్లే దారిని పట్టించుకున్న నాథుడే లేడు. ఇటీవల కాలంలో జ్యోతి క్షేత్రానికి ఎంతో మంది అధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు వచ్చి వెళ్లారు. కానీ జ్యోతి క్షేత్ర దారి గురించి ఆలోచించినటువంటి పరిస్థితి కనిపించలేదు. ఈ ప్రాంతంలో వాణిజ్య పంటలు, వ్యవసాయ ఉత్పత్తులు అనేకం ఇతర ప్రాంతాలకు వాహనాలలో తరలిస్తూ ఉంటారు. ఎన్నో ఏళ్ల క్రితం వేసిన దారి పాడైపోయి ఈ పరిసరాలలోన అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా రోడ్డు కు మహర్దశ వస్తుందని భావించిన ప్రజలకు నిరాశ మిగిలింది. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు ఈ రోడ్డును పరిశీలించి, పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కాశీనాయన మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## బోయిన్ పేట్ ప్రజల మీద అధికారులకు ఎందుకింత చిన్న చూపు

**మంథని :** మంథని మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని బోయిన్ పేట్ కు వెళ్లే ప్రధాన రహదారి ని నిర్మించకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, మున్సిపాలిటీకి అన్ని పనులు చెల్లిస్తున్న కూడా బోయిన్ పేట ప్రజల మీద అధికారులకు ఎందుకింత చిన్నచూపు అని మంథని మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పోతరవేని క్రాంతి కుమార్ ప్రశ్నించారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా బోయిన్ పేట్ కు సంబందించిన అభివృద్ధి పనులను అలాగే వదిలేస్తున్నారని అన్నారు. బోయిన్ పేట్ కు నిర్మించే ప్రధాన రహదారి పనులు గత సంవత్సర కాలంగా నత్తనడకన చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రెండు నెలల క్రితం రహదారి నిర్మాణం కోసం కంకర వేసి వదిలేశారని ఇప్పటి వరకు రహదారి పనులను చూసిన నాథుడే లేకపోగా ఆ వేసిన కంకర కూడా ఇటీవల కురుస్తున్న వర్షాలకు కొట్టుకపోయి గుంతలు పడి నీళ్ళు నిలిచిపోయి మనుషులు ఎవ్వరు నడవలేని స్థితిలో, వాహనాలు వెళ్ళలేని పరిస్థితి నెలకొందన్నారు. పొరపాటున వాహనదారులు రోడ్డుపైకి వెళితే అదుపు తప్పి పడిపోయి చాలా పెద్ద ప్రమాదాలకు గురైయ్యే అవకాశాలు

## జూన్ 4న పీడ విరగడై యేడాది కరపత్రాలను విడుదల చేసిన జనసేన

**తిరుపతి :** రాష్ట్రానికి పట్టిన పీడ విరగడై యేడాది అయిందని జనసేనపార్టీ తిరుపతి పట్టణాధ్యక్షుడు రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు ఒక కరపత్రం విడుదల చేసారు. రాజారెడ్డి మాట్లాడేఉతూ రాష్ట్రాన్ని పట్టిన దరిద్రం వదిలి యేడాది అయ్యింది. సుపరిపాలన మొదలై యేడాది అయ్యింది. రాష్ట్రానికి దక్కిన మహర్ధశకు ప్రతీకగా రేపు దీపావళి, సంక్రాంతి పండుగులను చేసుకుంటాం. తిరుపతిలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలు చేసుకుంటామని అన్నారు. ఇళ్ళ ముందు రంగవల్లులు, దీపాలను వెలిగించి పండుగ చేసుకుంటాం. వెన్నుపోటు దినం చేసుకోవడానికి సిగ్గుం డాలి. వెన్నుపోటు దినం కరెక్ట్ గా లేదు.. గొడ్డలిపోటు దినోత్సవం చేసుకోండి. కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసినందుకు వెన్నుపోటు దినం చేసుకో జగన్. కూటమి అభివృద్ధిని చూసి ఓర్వలేకే పనికిమాలిన కార్యక్రమాలు వైసిపి చేస్తోందని అన్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

**వ్యతిరేక గొంతుకలను అణచివేస్తున్నారు**

**పోలీసులు చితకబాదిన వారి కుటుంబాలను పరామర్శించిన జగన్**

**తెనాలి :** రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు జరుగుతోందని, వ్యవస్థలు అదుపు తప్పిపోతే.. పోలీసు వ్యవస్థ ఎలా దిగ జారి పోతుందో చెప్పడానికి తెనాలి ఘటన నిదర్శనం అని వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆరోపించారు. రెడ్ బుక్ పాలనకు వ్యతిరేకంగా బుధవారం వెన్నుపోటు దినోత్సవంగా నిరసనలకు పిలుపునిచ్చారు. తెనాలిలో పోలీసుల దాడిలో గాయ పడిన యువకుల కుటుంబాలను జగన్ పరామర్శిం చారు. గుంటూరు జిల్లా తెనాలిలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయని, రాష్ట్రంలో జరుగుతున్న అనేక సంఘనలు పరిశీలిస్తే, చంద్రబాబు, టీడీపీ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని తెచ్చి పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ, తనకు వ్యతిరేకంగా ఏ గొంతు వినిపించినా అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని జగన్ ఆరోపించారు.

## వెన్నుపోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డి దే.



కంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా: బండారు ఆనంద్

**గుంతకల్లు జూన్ 3 (ప్రజాజ్యోతి):** వెన్నుపోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డి దే.., అని,కంభకోణాల నుంచి ప్రతి దృష్టి మళ్ళించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా అని గుంతకల్లు టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ అన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మంగళవారం బండారు ఆనంద్ తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బండారు ఆనంద్ మాట్లాడు తూ 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 10 శాశం హామీలను కూడా అము చేయని చెయ్యలేదని, కూటమి ప్రభుత్వం 2024లో అధికారంలోకి వస్తేనే ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోని 70 శాతం హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేసిందని, గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం 85 శాతం హామీలకు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నపోటు పొడిచిందని,బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డి కి కొంత భాగస్వామ్యం కల్పిస్తి కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ని హత్య చేసి ఆ మైన్ రాజారెడ్డి కబ్జా చేశారు... బీసీలకు వెన్నుపాటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యాజమాని లయ్యారు. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని రూ. లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్ను పోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడు జగన్మోహన్ రెడ్డి,శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్బ చేసి ఫౌం శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడు, ఎత్తుకొని పెంచిన బాబాయ్ ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడు జగన్ అని,ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచిన జగన్మోహన్ రెడ్డి అని బండారు ఆనంద్ పేర్కొన్నారు. అనంతరం అంజి మాట్లాడుతూ మద్యపానం నిషేధం మాట తప్పి మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికి వెన్నుపోటు పొడిచాడు జగన్, మెగా డీఎస్సీ హామీ మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడు జగన్మోహన్ రెడ్డి అని అంజి పేర్కొన్నారు.బీసీ ఎస్టీ ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడు జగన్మోహన్ రెడ్డి అని గుజిరి మహమ్మద్ కాజా పేర్కొన్నారు. కూటమి పాలనలో తొలి ఏడాదిలోనే మొదటి నెల 4000 పింఛన్ అమలు చేసాం నెలకు రూ: 2720 కోట్లు ఏడాదిలోనే రూ:34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం,16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నాం, దీపం 2 కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం, ఇప్పటికే కోటి సిలిండర్లు ఇచ్చి ఈ పథకం కోసం ఏడాదికి రూ:2684 కోట్లు ఖర్చు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టి ఇప్పటికీ రూ:1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ రోడ్లు బాగు చేశాం. చాలు వచ్చాయి దెబ్బతిన్న రోడ్లను బాగు చేస్తున్నం ఇది నిరంతరం ప్రక్రియ గత ప్రభుత్వం లాగా వదిలేయ్యం. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేసి మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ:20 వేల ఆర్థిక సహాయం కింద రూ:259 కోట్లు ఇప్పటికే అందజేశామని ఇది కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమమని బండారు ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## లోన్స్ రికవరీ కోసం
## ఈ ఐదు బ్యాంకులు సరికొత్త ప్రణాళిక..




ప్రస్తుతం మూడు నుండి నాలుగు ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే మొండి బకాయిల రికవరీని అవుట్‌సోర్సింగ్ చేస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఈ ఏజెన్సీ ఏర్పడిన తర్వాత బ్యాంకులు ఈ చిన్న రుణాలకు బదులుగా పెద్ద ఎగవేతదారుల మొండి బకాయిలపై దృష్టి పెడతాయి. ప్రజలకు ఇచ్చే రుణాలలో బ్యాంకులు చిక్కుకోవడం చాలా సాధారణం. కానీ రుణం చిక్కుకున్నప్పుడు దానిని తిరిగి పొందడం చాలా కష్టం అవుతుంది. కానీ ఐదు ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిసి వచ్చి నిలిచిపోయిన రుణాలను తిరిగి పొందడానికి ఒక వ్యూహాన్ని రూపొందించాయి. ఎస్‌బీఐ,పీఎన్‌బీ, బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా ఐదు బ్యాంకులు రూ. 5 కోట్ల కంటే తక్కువ రిటైల్, ఎంఎస్‌ఎంఈ రుణాల రికవరీ కోసం ఒక ఉమ్మడి కలెక్షన్ ఏజెన్సీని సృష్టించే ప్రణాళికపై పనిచేస్తున్నాయి. ఎకనామిక్ టైమ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. ప్రస్తుతానికి ఈ ఐదు ప్రభుత్వ రంగ బ్యాంకులు,ఇండియా డెట్ రిజల్యూషన్ కంపెనీ లిమిటెడ్ అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ – ఒక సంస్థను ఏర్పాటు చేస్తాయి. ఇది రుజువు ఆధారంగా ఉంటుంది. తరువాత ఇతర బ్యాంకులు దానిలో చేరతాయి. నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరహాలో దీనిని ఏర్పాటు చేయడం ఉద్దేశ్యం ఏమిటంటే, ఇది బ్యాంకులు కోర్ బ్యాంకింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా ఒకే రుణం తీసుకున్న వ్యక్తి అనేక బ్యాంకుల నుండి డబ్బు తీసుకున్నప్పుడు. ప్రస్తుతం మూడు నుండి నాలుగు ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే మొండి బకాయిల రికవరీని అవుట్‌సోర్సింగ్ చేస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఈ ఏజెన్సీ ఏర్పడిన తర్వాత బ్యాంకులు ఈ చిన్న రుణాలకు బదులుగా పెద్ద ఎగవేతదారుల మొండి బకాయిలపై దృష్టి పెడతాయి. పీఎన్‌బి మోసం కేసుతో సహా ఇలాంటి కేసులు చాలా ఉన్నాయి. బ్యాంకుకు ఈ మోసం గురించి చాలా ఆలస్యంగా తెలిసింది.

## అదానీ గ్రూప్‌పై అమెరికా దర్యాప్తు
## తోసిపుచ్చిన అదానీ గ్రూప్




గౌతమ్ అదానీ గ్రూప్ మరోసారి వివాదాల్లో చిక్కుకుంది. గుజరాత్‌లోని తన ముంద్రా రేవు ద్వారా కొన్ని కంపెనీలు ఇరాన్ ఎల్‌పీజీ దిగుమతి చేసుకునేందుకు సహకరించిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణలపై అమెరికా దర్యాప్తు సంస్థలు దర్యాప్తు ప్రారంభించినట్టు వాల్‌స్ట్రీట్ జర్నల్ ఒక కథనం ప్రచురించింది. అయితే అదానీ గ్రూప్ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇరాన్ నౌకలు ఏవీ కూడా ఎల్‌పీజీతో తమ రేవులకు రాలేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తమపై అమెరికా సంస్థలు దర్యాప్తు జరుపుతున్న విషయం కూడా తమకు తెలియదని తెలిపింది. కొన్నిసంస్థలు దురుద్దేశాలతో తమపై కావాలనే ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు ప్రచారం చేస్తున్నాయని అదానీ గ్రూప్ తెలిపింది. 'మా రేవుల ద్వారా ఇరాన్ నుంచి వచ్చే ఎలాంటి సరుకుల ఎగుమతి, దిగుమతులను అనుమతించడం లేదు. అది మా విధానపరమైన నిర్ణయం. ఇరాన్ జెండాతో వచ్చే నౌకలు లేదా నేరుగా ఇరాన్ రేవుల నుంచి వచ్చే నౌకలు అన్నిటికి ఇది వర్తిస్తుంది' అని తెలిపింది. దేశంలో రుణ విభాగాన్ని ఉత్తేజితం చేయడంతో పాటు పలు రకాల అస్థిరతలను దీటుగా ఎదుర్కొనగల శక్తి కల్పించడం కోసం రిజర్వ్ బ్యాంక్ ఈసారి అర శాతం మేరకు రెపోరేటును తగ్గించవచ్చని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. బుధవారం ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశాలు ప్రారంభమవుతాయి. శుక్రవారం ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఎంపీసీ నిర్ణయాలను ప్రకటించనున్నారు.

# బంగారం ధర రూ. 12,000 తగ్గుతుందా?



కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా మాట్లాడుతూ.. ప్రస్తుతం బంగారం ధర కొంతవరకు పెరుగుతున్నప్పటికీ, రాబోయే కాలంలో బంగారం ధర తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. గత కొన్ని నెలలుగా బంగారం ధర చాలా హెచ్చుతగ్గులకు లోనవుతోంది. కొన్ని రోజుల క్రితం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. ఆ తర్వాత ధరలో తగ్గుదల కనిపించింది. ప్రస్తుతం బంగారం ధర 10 గ్రాములకు 97,000 రూపాయలుగా ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే రోజుల్లో బంగారం ధర దాదాపు 12,000 రూపాయల వరకు తగ్గవచ్చు. బంగారం ధర 10 గ్రాములకు 80,000 నుండి 85,000 రూపాయల మధ్య ఉండవచ్చని చెబుతున్నారు. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా మాట్లాడుతూ.. ప్రస్తుతం బంగారం ధర కొంతవరకు పెరుగుతున్నప్పటికీ, రాబోయే కాలంలో బంగారం ధర తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఏప్రిల్–మే నెలల్లో బంగారం ధర 10 శాతం మెరుగుదల కనిపించింది. కానీ రాబోయే కాలంలో ప్రస్తుత రేటు వద్ద రూ. 12,000 తగ్గుదల కనిపించవచ్చు. బంగారం రూ. 80,000, రూ. 85,000 మధ్య ఉండవచ్చు. పాకిస్తాన్‌పై భారతదేశం ఆపరేషన్ సిందూర్ తర్వాత బంగారం ధరలు తగ్గాయి. బంగారం ధర 10 గ్రాములకు రూ. 2,000 తగ్గింది. ఇప్పుడు రాబోయే కాలంలో బంగారం మరింత చౌకగా మారవచ్చు. దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. 1. బంగారం ధరలు పెరిగినప్పుడు, మార్కెట్లో లాభాలు వస్తుంటాయి. గోల్డ్ ఇటిఎఫ్‌లు పెరిగాయి. దీనివల్ల లాభాలు ఆర్జించడానికి బంగారాన్ని అమ్మే అవకాశం ఉంటుంది. ఇది బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతుంది. 2. ప్రపంచ సంఘటనలు బంగారం ధరను ప్రభావితం చేస్తాయి. ప్రపంచ స్థాయిలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పుడల్లా బంగారం ధర పెరుగుతుంది. కానీ ప్రస్తుతం అమెరికా సుంకాలపై తన వైఖరిని మృదువుగా చేసింది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గాయి. దీని వలన బంగారం ధర తగ్గుదల ఉండవచ్చు. 3.బంగారం ధరలో ఆర్‌బిఐ ద్రవ్య విధానం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జూన్ 6న ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించే అవకాశం ఉంది. ఈ పరిస్థితి బంగారం ధరపై ప్రభావం చూపవచ్చు. ధరలో తగ్గుదల ఉండవచ్చు. 4. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వడ్డీ రేట్లను తగ్గించాలని ఫెడ్‌పై నిరంతరం ఒత్తిడి తెస్తున్నారు. ఫెడ్ రేట్లను తగ్గిస్తే బంగారానికి మద్దతు లభిస్తుంది. కానీ ప్రస్తుతం ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం లేదు. వడ్డీ రేట్లలో కోత ఉంటే బంగారం ధర తగ్గవచ్చు.

# రూ.40వేల కోట్ల ఎగుమతులకు దెబ్బ

ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలను రెట్టింపు చేయడంతో భారత ఎగుమతులు తీవ్రంగా ప్రభావితమవుతాయని ఆ రంగం పారిశ్రామిక వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోన్నాయి. స్టీల్, అల్యూమినియంపై ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు ఈ రంగాన్ని దెబ్బతీయనున్నాయని ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఇఇపిసి) తెలిపింది. ప్రస్తుతం యుఎస్‌కు ఏడాదికి 5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.40వేల కోట్ల పైగా) విలువ చేసే స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేస్తోంది. మార్చి 18 నుంచి అమలు చేస్తోన్న 25 శాతం సుంకాలతో ఇప్పటికే గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న భారత ఎగుమతుదారులపై తాజా పెంపు మరింత ప్రతికూలతలను పెంచనుంది."ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై 50 శాతం సుంకాన్ని యుఎస్ అమలు చేస్తే ఆ వస్తువుల ఎగుమతులు మరింత ఖరీదైనవిగా మారనున్నాయి. ఇది ఎగుమతుల తగ్గుదలకు దారి తీయవచ్చు". అని ఇవిపిసి ఇండియా పంకజ్ చద్దా అన్నారు. మరోవైపు బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, స్టీల్‌పై ఉన్న 25 శాతం సుంకాన్ని అమెరికా మినహాయించిన విషయాన్ని చద్దా గుర్తు చేశారు. భారత్ కూడా ద్వైపాక్షిక చర్చల ద్వారా ఇలాంటి సానుకూల మినహాయింపును కోరాలని సూచించారు. అమెరికా చర్యలు భారత ఉత్పత్తిదారులు, ఎగుమతిదారుల లాభదాయకతను దెబ్బతీస్తుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) వ్యవస్థాపకుడు అజరు శ్రీవాస్తవ ఇంతక్రితం ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌పై ఈ ప్రభావం ప్రత్యక్షంగా ఉంటుందన్నారు. ఈ సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికా ఎగుమతులపై భారత్ ప్రతీకార సుంకాలను విధిస్తుందో లేదో చూడాలని అన్నారు. ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు భారత అల్యూమినియం ఇండిస్టీని దెబ్బతీయనున్నాయని అల్యూమినియం అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ఆందోళన వ్యక్తం చేసింది.



# 18 ఏళ్ల నిరీక్షణకు తెర..
# ఐపీఎల్‌లో ఆర్సీబీకి తొలి టైటిల్




**అహ్మదాబాద్:** ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కల నెరవేరింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ తొలి టైటిల్ సాధించింది. పంజాబ్ కింగ్స్ (%ూబఅయిఖఎ ఖఱఅస్త్రం%)తో జరిగిన ఫైనల్‌లో 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. శశాంక్ సింగ్ (61లిబీ 30 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లు) పోరాడినా పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. పంజాబ్ బ్యాటర్లలో జోష్ ఇంగ్లిస్ (39బీ 23 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (26), ప్రియాంశ్ ఆర్య (24), నేహల్ వధేరా (15) పరుగులు చేశారు. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 2, కృనాల్ పాండ్య 2, హేజిల్‌వుడ్, రొమారియో షెఫర్డ్, యశ్ దయాళ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

### ఆరంభం బాగున్నా..

లక్ష్యఛేదనకు దిగిన పంజాబ్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. ప్రియాంశ్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ నిలకడగా బౌండరీలు బాది తొలి వికెట్‌కు 43 పరుగులు జోడించారు. హేజిల్‌వుడ్ వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్ ఇచ్చిన క్యాచ్‌ను రొమారియో షెఫర్డ్ అందుకోలేకపోయాడు. హేజిల్ వుడ్ వేసిన ఐదో ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లు బాదిన ప్రియాంశ్.. చివరి బంతికి ఔటయ్యాడు. బౌండరీ లైన్ వద్ద ఫిల్ సాల్ట్ అద్భుతమైన క్యాచ్ అందుకోవడంతో ప్రియాంశ్ వెనుదిరిగాడు. పవర్ ప్లే ముగిసేసరికి పంజాబ్ 52/1తో నిలిచింది. సుయాశ్ శర్మ వేసిన 8వ ఓవర్‌లో జోష్ ఇంగ్లిస్ రెండు సిక్స్‌లు కొట్టాడు. కృనాల్ వేసిన తొమ్మిదో ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్.. భువీకి క్యాచ్ ఇచ్చాడు. తర్వాత వచ్చిన శ్రేయస్ అయ్యర్ (1)ని రొమారియో షెఫర్డ్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ జితేశ్‌కు చిక్కాడు. జోష్ ఇంగ్లిస్ దూకుడుగా ఆడటంతో 12 ఓవర్లకు పంజాబ్ 98/3తో మెరుగైన స్థితిలో కనిపించింది. అయితే, తర్వాతి ఓవర్‌లోనే ఇంగ్లిస్‌ను కృనాల్ వెనక్కి పంపాడు. నేహల్ వధేరా (15), మార్కస్ స్టొయినిస్ (6) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. అయితే, చివర్లో శశాంక్ సింగ్ దూకుడుగా ఆడాడు. భువనేశ్వర్ 19 ఓవర్‌లో సిక్స్, ఫోర్ బాదాడు. హేజిల్‌వుడ్ 20వ ఓవర్‌లో విజయ సమీకరణం 29 కాగా.. తొలి రెండు బంతులు డాట్ అయ్యాయి. తర్వాత దీంతో ఆర్సీబీ విజయం ఖరారైపోయింది. చివరి నాలుగు బంతులకు శశాంక్ వరుసగా 6, 4, 6, 6 బాదినా ప్రయోజనం లేకపోయింది. దీంతో ఆర్సీబీ తొలిసారి ఛాంపియన్‌గా అవతరించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ.. బ్యాటర్లలో విరాట్ కోహ్లి (43బీ 35 బంతుల్లో 3ఐ4) రాణించాడు. ఫిల్ సాల్ట్ (16బీ 9 బంతుల్లో 2ఐ4, 1ఐ6) మయాంక్ అగర్వాల్ (24బీ 18 బంతుల్లో 2ఐ4,1ఐ6), రజత్ పాటిదార్ (26బీ 16 బంతుల్లో 1ఐ4, 2ఐ6), లివింగ్‌స్టన్ (25బీ 15 బంతుల్లో 2ఐ6), రొమారియో షెఫర్డ్ (17బీ9 బంతుల్లో 1ఐ4బీ 1ఐ6) కీలక ఇన్నింగ్స్ ఆడారు. జితేశ్ శర్మ (24బీ 10 బంతుల్లో 2ఐ4, 2ఐ6) మెరుపులు ఆకట్టుకున్నాయి. పంజాబ్ బౌలర్లలో జెమీసన్, అర్ష్‌దీప్ సింగ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా అజ్మతుల్లా, యుజ్వేంద్ర చాహల్, విజయ్‌కుమార్ తలో వికెట్ తీశారు.




# స్పోర్ట్స్

## వెస్టిండీస్ జట్టు ప్రకటన..
## విధ్వంసకర వీరుడి రీ ఎంట్రీ





ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లకు రెండు వేర్వేరు జట్లను వెస్టిండీస్ క్రికెట్ ప్రకటించింది. గతేడాది బార్బడోస్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో గాయపడ్డ స్టార్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ తిరిగి జట్టులోకి వచ్చాడు. అతడితో పాటు మాజీ కెప్టెన్ హోల్డర్‌కు సెలక్టర్లు పిలుపునిచ్చారు. అయితే రస్సెల్ కేవలం ఇంగ్లండ్ సిరీస్‌కు మాత్రమే అందుబాటులో ఉండనున్నాడు. అదేవిధంగా సూపర్ ఫామ్‌లో ఉన్న కీస్ కార్టీ.. ఇంగ్లండ్ సిరీస్‌కు దూరంగా ఉండనున్నాడు. అతడు ఐర్లాండ్ పర్యటనకు తిరిగి జట్టులో చేరనున్నాడు. టెస్టు కెప్టెన్ రోస్టన్ ఛేజ్, స్టార్ ఓపెనర్ బ్రాండెన్ కింగ్ సైతం ఇంగ్లండ్ టూర్ తర్వాత తమ స్వదేశాలకు పయనం కానున్నారు. మరోవైపు ఈ రెండు సిరీస్‌లకు విధ్వంసకర వికెట్ కీపర్ బ్యాటర్ నికోలస్ పూరన్ దూరమయ్యాడు. అతడికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. విండీస్ జట్టు ప్రస్తుతం ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడుతోంది. ఆ తర్వాత జూన్ 6 నుండి 10 వరకు ఇంగ్లండ్–విండీస్ మధ్య మూడు టీ20ల సిరీస్ జరగనుంది. అనంతరం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనున్న కరేబియన్ జట్టు. .జూన్ 12 నుండి 15 వరకు ఆతిథ్య టీమ్‌తో మూడు టీ20లు ఆడనుంది.

**ఇంగ్లండ్‌తో టీ20లకు విండీస్ జట్టు**

షాయ్ హోప్ (కెప్టెన్), కీసీ కార్టీ, జాన్సన్ చార్లెస్, మాథ్యూ ఫోర్డ్, జైడ్ గూలీ, షిమ్రాన్ హెట్మైర్, జాసన్ హోల్డర్, అకేల్ హొసేన్, అల్జారి జోసెఫ్, ఎవిన్ లూయిస్, గుడాకేష్ మోటీ, రోవ్‌మన్ పావెల్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్

**ఐర్లాండ్‌తో టీ20లకు విండీస్ జట్టు**

షాయ్ హోప్ (కెప్టెన్), జాన్సన్ చార్లెస్, రోస్టన్ చేజ్, మాథ్యూ ఫోర్డ్, షిమ్రాన్ హెట్మైర్, జాసన్ హోల్డర్, అకేల్ హొసేన్, అల్జారి జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, గుడాకేష్ మోటీ, రోవ్‌మన్ పావెల్, ఆండ్రీ రస్సెల్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్



# ఏంటి హరిహర వీరమల్లు మళ్లీ వాయిదా?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందిన ప్రతిష్టాత్మక చిత్రం హరిహర వీరమల్లు. ఈ సినిమా ఇప్పటికే అనేక సార్లు వాయిదా పడి ఎట్టకేలకి జూన్ 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. రిలీజ్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ తిరుపతిలోని ఎస్వీయూ తారకరామ క్రీడా మైదానంలో ఈ నెల 8న గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారని, దీనికోసం పవన్ కల్యాణ్ 7వ తేదీన తిరుపతి చేరుకోనున్నారని వార్తలు వచ్చాయి. మూవీ ఈవెంట్‌కి రజనీకాంత్ గెస్ట్‌గా రానున్నట్టు కూడా ప్రచారం నడిచింది. కాని ఉన్నట్టుండి ఇప్పుడు ఈ సినిమా మళ్లీ వాయిదా పడినట్టు ప్రచారం నడుస్తుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున ఈ సినిమాను వాయిదా వేయాలని నిర్మాతలు అనుకుంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాస్తవ కథతో హరి హర వీరమల్లు సినిమాను భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఈ సినిమాకి సంబంధించి ఇరాన్, పలు ఇతర దేశాల్లో టెక్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాలేదు కాబట్టి హడావిడిగా చివరి నిమిషంలో సినిమాని విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మూవీ రిలీజ్ మరో సారి వాయిదా వేయాలని అనుకుంటున్నారట. బయ్యర్స్ కూడా ఇంకా దొరకలేదనే టాక్ నడుస్తుంది. వర్క్ పూర్తి కాని నేపథ్యంలోనే మూవీ ట్రైలర్ కూడా ఇంకా విడుదల చేయలేదని అంటున్నారు. ఇన్నిసార్లు మూవీ వాయిదా పడడంతో అభిమానులు ఆశలు, ఉత్సాహంపై నీళ్లు జల్లినట్టు అయింది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే ఈ చారిత్రక యాక్షన్ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, ఎ.ఎం. జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించారు. పురాణ బందిపోటు వీరుడి కథగా ఈ చిత్రాన్ని రూపొందిస్తుండగా, ఇందులో పవన్ సరసన నిధి అగర్వాల్ నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, నర్గీస్ ఫక్రి, నోరా ఫతేహి వంటి ప్రముఖ తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# మై డియర్ శేఖర్..
# నీలాంటి అభిమాని ఉండడం ఆనందకరం

మెగాస్టార్ చిరంజీకి సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వీరాభిమాని. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సినిమాల్లోకి వచ్చాడట. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవిని కలిసి.. ఆయన ఈ విషయాన్ని చెప్పారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. శేఖర్ కమ్ములపై ప్రశంసలు కురిపించారు. 'మై డియర్ శేఖర్, మీలాంటి ఒక అభిమాని ఉండటం నాకూ అంతే ఆనందకరం. మీ ప్రస్థానానికి స్ఫూర్తి నిచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ల జర్నీలో ఆ విధంగా నేనూ ఒక భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు, ఒక సోషల్ కామెంట్ ని జత చేసి ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిలిం మేకింగ్ లో మీ కంటూ ఒక ప్రత్యేక శైలిని క్రియేట్ చేసుకున్న మీరు ఇలాగే మరో 25 ఏళ్ళు, మరెన్నో జనరంజకమైన సినిమాలు 'వ్రాస్తూ', తీస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తున్నాను' అని చిరంజీవి ట్వీట్ చేశాడు. 'డాలర్ డ్రీమ్స్' సినిమాతో దర్శకుడిగా మారిన శేఖర్ కమ్ములు.. ఆనంద్ మూవీతో సూపర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు. గోదావరి, లీడర్, ఫిదా, లవ్ స్టోరీ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. ఆయన దర్శకత్వం వహించిన తొలి పాన్ ఇండియా మూవీ కుబేర ఈ నెల 20న రిలీజ్ కాబోతుంది. ధనుష్ హీరోగా నటించిన ఈ చిత్రంలో నాగార్జున, రష్మిక కీలక పాత్రలు పోషించారు.







# చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయిగా
# అమర్ దీప్, సుప్రీత..



ఎమ్3 మీడియా పతాకంపై మహా మూవీస్ సౌజన్యంతో బిగ్ బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి, నటి సురేఖ వాణీ కూతురు సుప్రీతా నాయుడు హీరో హీరోయిన్ గా మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కుతుంది.. ఈ సినిమాకు "చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ ను పాత్రికేయుల సమక్షంలో విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా చిత్ర విశేషాలు తెలియజేస్తూ.. హీరోయిన్ సుప్రీతా నాయుడు మాట్లాడుతూ "సినిమా స్టార్టింగ్ టైం లో నాకు భయం వేసింది కానీ ఇప్పుడు కాన్ఫిడెంట్ వచ్చింది. మా డైరెక్టర్ కి థాంక్స్ మా హీరో అమరదీప్ కి థాంక్స్, షూటింగ్ టైం లో చాలా సపోర్ట్ చేశారు. మా నిర్మాత నన్ను తన ఇంటి అమ్మాయిలా చూసుకున్నారు. ఈరోజు టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేసాము. విజువల్స్ చాలా బాగున్నాయి" అని తెలిపారు హీరో అమరదీప్ చౌదరి మాట్లాడుతూ "టైటిల్ చాలా బాగుంది, నా మొదటి సినిమా కి ఇంత మంచి టైటిల్ లో వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నా జర్నీ లో మహేంద్ర గారు లాంటి మంచి ప్రొడ్యూసర్ ని నేను ఎక్కడ చూడలేదు. సినిమా ని నమ్మితే ఎంత ఆయన ఖర్చు పెడతారు. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చాక సినిమా ఎందుకు లేట్ అవుతుంది అని అడుగుతున్నారు, చక్కగా ప్లాన్ చేసుకుని మంచి సినిమా తో రావాలని అనుకున్నాను, అని కుదరడానికి ఇంత సమయం పట్టింది. "చౌదరి గారి అబ్బాయి తో నాయుడు గారి అమ్మాయి" మంచి సినిమా. మంచి ప్లానింగ్ తో ఈ సినిమా చేసాము. బాగా వచ్చింది. తెలుగు ప్రేక్షకులందరికీ నచ్చుతుంది" అని తెలిపారు. అలాగే నటి సురేఖ వాణి మాట్లాడుతూ "టైటిల్ చాలా బాగుంది. మంచి మంచి కామెంట్స్ వచ్చాయి. సినిమా చాలా బాగా రావాలి సూపర్ హిట్ కావాలి" అని కోరుకున్నారు.





# మంచు మనోజ్ వద్దన్నాడు..
# అదే కథతో రామ్ చరణ్ సూపర్ హిట్

సుమారు ఎనిమిదేళ్ల తర్వాత సిల్వర్ స్క్రీన్ పై కనిపించాడు రాక్ స్టార్ మంచు మనోజ్. విజయ్ కనకమేడల దర్శకత్వంలో అతను నటించిన తాజా చిత్రం భైరవం. మనోజ్ తో పాటు బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ఈ సినిమాలో హీరోలుగా కనిపించారు. మే 30న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళుతోంది. ఇందులో మంచు మనోజ్ పోషించిన గజపతి పాత్రకు కూడా ఆడియెన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. చాలా రోజుల తర్వాత మంచు మనోజ్ సిల్వర్ స్క్రీన్ పై కనిపించాడని, గజపతిగా మంచు వారబ్బాయి అదరగొట్టాడని, అతని స్క్రీన్ ప్రజెన్స్ సూపర్బ్ గా ఉందని ప్రశంసలు వస్తున్నాయి. భైరవంతో మంచు మనోజ్ సాలిడ్ కమ్ బ్యాక్ ఇచ్చాడని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కాగా భైరవం సినిమా ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యాడు మనోజ్. ఈ సందర్భంగా తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఇదే క్రమంలో తన సినిమా కెరీర్ లో ఇప్పటివరకూ వదలుకున్న బ్లాక్ బస్టర్ సినిమాల గురించి వెల్లడించాడు. "రచ్చ సినిమా ముందుగా నా వద్దకు వచ్చింది. కానీ డేట్స్ సర్దుబాటు చేయలేక వద్దన్నాను. అయితే ఆ తర్వాత నా ఫ్రెండ్ రామ్ చరణ్ ఆ సినిమా చేసినందుకు చాలా హ్యాపీ. అది చాలా పెద్ద హిట్టయింది. అలానే 'ఆటోనగర్ సూర్య' సినిమా వదులుకున్నా. అది నాగచైతన్య దగ్గరకు వెళ్ళింది. 'అర్జున్ రెడ్డి' మూవీ కూడా ముందు నాకే వచ్చింది. 'పోటుగాడు' టైంలో కొన్ని రోజులు ట్రావెల్ కూడా చేసాం. కానీ కొన్ని కారణాల వల్ల వదులుకోవాల్సి వచ్చింది. మంచి దర్శకులతో వర్క్ చేసే ఛాన్స్ మిస్ చేసుకున్నా. ఒకటి పోతే ఇంకొకటి వస్తుందని నేను నమ్ముతున్నా. త్వరలో అలాంటి ఆఫర్స్ ఏమైనా వస్తాయేమో చూడాలి' అని మంచు మనోజ్ చెప్పుకొచ్చారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com